## దొరల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగింది



2

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 30 నవంబర్ 2024 | పేజీలు-19

# ప్రారంభానికి సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

డిసెంబర్ 9న ముహూర్తం!

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు

రూ.300 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం

డిసెంబరు 9న ప్రారంభోత్సవానికి ప్రణాళిక



ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్‌గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్‌ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనిని అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును - మిగతా2లో

## ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ లు తనిఖీలు చేయాలి

## -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**మండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ పాఠశాలల ఆర్‌సి ఓలతో కలెక్టర్ సమీక్ష**

**వసతి గృహాలు గురుకులాలలో అవసరమైన మరమ్మత్తుల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలి**

**సంగారెడ్డి, నవంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలాలు , మాడల్ పాఠశాలలలో మండల ప్రత్యేక అధికారులు,ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, ఆర్ సి ఓ లు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. - మిగతా2లో

## కెసిఆర్ వ్యక్తి కాదు ఒక చరిత్ర...

చరిత్రను చెరపాలని చూడడం మూర్ఖత్వం అవుతుంది

దీక్షా దివాస్ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి )**

తెలంగాణలో నివసించే ఏ రాష్ట్ర ప్రజలైనా మా వాళ్లే అని ప్రాంతాల కుతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమంభారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, - మిగతా2లో



### ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల

# పాఠశాలలు, కేజీబీవీ లు తనిఖీలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి



శుక్రవారం కలెక్టరేట్లో ఆయా శాఖల అధికారులు ,గురుకులాల , కేజీబీబీల ప్రత్యేక అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల పరిధి సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలను కేజీబీవీపీలను మోడల్ పాఠశాలలను ప్రతి వారం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ,కళాశాలలో ,విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు . వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ సమయంలో ఆయా సంస్థల్లోని వంట గదులు, స్టోర్ రూమ్లను డైనింగ్ హాల్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు . తరగతి గదులు విద్యార్థుల గదులను కిటికీలు డోర్లు అవసరమైన మరమ్మతులకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అవసరమైన అద్దె భవనం యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ , సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ కు సంబంధించిన నివేదికలు అందించాలన్నారు వసతి గృహాలకు విద్యార్థులకు సరిపడా మంచినీటి కనెక్షన్లు ఇప్పించాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు అందించే విషయంలో అలసత్వం వహించద్దు అన్నారు. మిషన్ భగీరథ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో కస్తూర్బా పాఠశాలల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా తెలుసుకోవాలన్నారు. వసతి గృహాల సందర్శన సమయంలో స్టోర్ రూమ్లను పరిశీలించి నాసిరకం వస్తువులను వెంటనే వెనక్కి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యంలో తెల్ల పురుగులు లాంటివి వస్తే వెంటనే స్టాకు వెనక్కు పంపాలన్నారు. ఎక్స్పైరీ డేట్ అయిన వస్తువులను వెంటనే స్టాక్ నుండి తీసివేయించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తయారు చేసేలా వంట ఏజెన్సీ సిబ్బంది , విద్యార్థుల సంఖ్యకు సరిపడా నియమించుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వసతి గృహంలో ఉన్న ప్రతి చిన్న సమస్యలు సైతం గుర్తించి వాటి మరమ్మత్తులకు పూర్తిస్థాయి నివేదికను అందజేయాలన్నారు. ప్రైవేటు అద్దె భవనాల్లో ఉన్న సంస్థల లో అవసరమైన మనమత్తులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే మనమతులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జడ్పీసీఈఓ జానకి రెడ్డి , జిల్లాలోని వివిధ మండలాల ప్రత్యేక అధికారులు బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు , ఆర్సిఓలు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

-మొదటిపేజీ తరువాయి



పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతో ఎంతో మందికి కనులవిందుగా మారనుంది. ఇందులో భాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది.

మొదటి విడతలో : ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి), పక్షుల గ్యాలరీ, వివిధ రకాల పూలతో కూడిన ఉద్యానవనం, బటర్‌ఫ్లై పార్కు, పార్కులో అందంగా తీర్చిదిద్దిన పచ్చికబయళ్లను(గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

రెండో దశలో : ఫేజ్–11 కింద అక్వేరియం, ఇతర ప్రకృతి అందాలు, థీమ్ పార్కులు పర్యాటకులను కనువిందు చేయనున్నాయి.

ఇవీ ప్రత్యేకతలు

అందమైన ప్రకృతి రమణీమైన ల్యాండ్‌స్కేపింగ్

వివిధ రకాల ఆటలు, సాహసాలతో అడ్వెంచర్ జోన్

దేశంలోనే అతి పెద్దదైన ఏవియరీ

లగ్జరీ రిసార్టుతో పాటు మినీ కన్వెన్షన్ సెంటర్

సముద్ర జీవులతో అక్వేరియం

2.5 కిలోమీటర్ల దూరంతో కూడిన ఏలివేటెడ్ వాక్ ప్రాంతం

అవుటర్ రింగ్‌రోడ్డుకు అటు, ఇటు రాకపోకలు సాగించేందుకు సస్పెన్షన్ వంతెన

# కెసిఆర్ వ్యక్తి కాదు ఒక చరిత్ర...

-మొదటిపేజీ తరువాయి

నాయకులు, కార్యకర్తలు సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ, దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్. దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి దీక్షా దివాస్ కార్యక్రమ ఇంచార్జ్, ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి , మాధవరం కృష్ణారావు , మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షా దివాస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్థూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ “తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో” అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివాస్ అని అన్నారు. గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దక్కుతుందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హెూం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కెసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర.... తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ, చరిత్రను మర్చిపోయాలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుంది.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం, అభివృద్ధిలో కుల, మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు, ఫ్లై ఓవర్ లు, మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పండుగ గురించి అవగాహన కార్యక్రమం



**జహీరాబాద్, నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ కార్యాలయం పిఏసిఎస్ ఝరాసంగం సంఘం పరిధిలోని రైతులకు రైతుల పండుగ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రైతుల పండుగ కార్యక్రమం సంఘం నుండి రైతులు వెళ్లడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్ సంఘ కార్యదర్శి ని అహ్మద్ మరియు సంఘ సిబ్బంది సంఘ సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**నారాయణఖేడ్:**



పట్టణంలోని పురాతన శ్రీ రామ మందిర్ లో శనివారం నాడు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని యువకులు ముందుకొచ్చి విజయ వంతం చేయగలరని ప్రముఖ సామాజిక సేవకర్త తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత డి ఓంప్రకాష్ కోరారు. అని దానంలో కన్నా రక్తదానం గొప్పదని కనుక ప్రతి ఒక్క రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని వారు ఒక ప్రకటనల్లో కోరారు.

## బషీరాబాద్ మండల్ నూతన ఎస్ఐగా పి.శంకర్




**బషీరాబాద్ నవంబర్ 29 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ పి.శంకర్ శుక్రవారం రోజు పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన టు వంటి ఎస్సై గపార్ వికారాబాద్ ఎస్పీ ఆఫీసుకు బదిలీ అయినారు. ఈ సందర్భంలో నూతన ఎస్ఐ పి,శంకర్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ, మద్యం ,వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామని నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# దొరల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగింది

**-కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చిన్నకోదూర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**

నీళ్లు నిధులు నియామకాలు అనే ఉద్దేశ్యం తో ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రన్ని తమ స్వార్ధ రాజకీయాల కోసం తెలంగాణను సంపదను దోచుకున్న దొరల పాలనకు తెలంగాణ ప్రజలు విముక్తి పలికారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు .దీక్షా దివస్ పేరుతో దొంగ దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. అధికారం లో వున్నప్పుడు దొరల అహ కారంతో ఒక నయ నిజాంలాగా ప్రవర్తిస్తూ ప్రశ్నించే గొంతుకలమీద అక్రమకేసులు బనాయించరన్నారు. ఉద్యమాలు పుట్టిన పార్టీ అని గొప్పలు చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు అధికారం లో ఉన్నప్పుడు మాత్రం ధర్నా చౌక్ ఎత్తి వేసి కనీసం నిరసన తెలియజేయకుండా చేసిన దొంగలు ఇప్పుడు దీక్షదివాస్ పేరు తో దొంగ దీక్షలు చేసిప్రజలను మభ్యపె ట్టాలని చూస్తే ప్రజలే బిఆర్ఎస్ పార్టీ ని పాతాళానికి తొక్కు తారన్నారు. అదేవిధంగా ప్రజా పాలన.ఆరు గ్యారంటీల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజల్లో పెరుగుతున్న ఆధారణ చూసి జీర్ణించుకోలేక ఇలాంటి చౌకబారు. విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. అంతే కాకుండా కేసీఆర్ చేసిన దొంగ దీక్షల వల్ల కెసిఆర్ దొర కుటుంబం ప్రాణ త్యాగాలు చేస్తేనో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగలేదని . దొరలు రెచ్చ గొట్టి ఎందరో విద్యార్థుల బలిదానాల వల్ల అప్పు డున్న



కాంగ్రెస్ మంత్రులు పదవులు సైతం త్యాగం చేసి ఎంపీ లు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ .పార్లమెంట్ లో ఆంధ్ర ఎంపీ లతో కొట్లాడి అప్పటి ఆంధ్ర ఎంపీ లగడపాటి చేసిన పెప్పర్ స్ప్రే దాడిని కూడా ఎదుర్కొని ఉమ్మడి జిల్లా మంత్రి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్య మంత్రి హోదాలో సి డబ్ల్యు సి సమావేశం లో ఏకా దాటిగా నాలుగు గంటల పాటు తెలంగాణ వాదిగా తెలంగాణ కు జరుగుతున్న అన్యా యాన్ని వివరించి ఒప్పించి మరి 4 కోట్ల జనాభా 60 ఏండ్ల తెలంగాణ రాష్ట్ర కళ సహా కారమయ్యేలా సోనియా గాంధీ ని ఒప్పించారు. తప్ప పార్లమెంట్ లో ఏక లింగంగా వున్నా అప్పటి తెరాస, ఎంపీ ,కేసీఆర్ వల్ల తెలంగాణ ఏర్పాటు జరగలేదని విమర్శించారు. ఈ కార్యక్రమం లో పరశురాం ,కొమ్ము ప్రశాంత్, సురేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప దీక్షకు కుల సంఘాలు భారీగా తరలి రావాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో కుల సంఘాలు కీలకపాత్ర పోషించాలని కుల సంఘాల జేఏసీ ప్రతినిధి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి యాదగిరి, మాల మహా నాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత అస్తిత్వం ఉనికి కోసం అన్ని కుల సంఘాలు ఏకమై చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. 30న నేడు చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగే ప్రజా సంకల్ప దీక్షకు నాలుగు మండలాల కుల సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు తడక లింగమూర్తి, గౌడ సంఘం నాయకులు అంబటి అంజయ్య గౌడ్,కురుమ సంఘం నాయకులు జంగిలి



యాదగిరి, రెడ్డి సంఘం నాయకులు మిట్టపల్లి నర్సిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల ఇసాక్, సనవాల ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్, రైతు సంఘాల సమన్వయ కర్త కత్తుల భాస్కర్ రెడ్డి, జేఏసీ మండల నాయకులు పోతుగంటి ప్రసాద్, మద్దూరి కనకయ్య, పాల్గొన్నారు.

# భక్తి భావంతో అయ్యప్పలకు అన్నప్రసాదం చేస్తే మహాపుణ్యం

**-అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాదం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నామని, తోటి వారితో సోదర భావంతో మెలిగి ప్రేమ దయ మానవత్వం కలిగి ఉండటం అయ్యప్ప మాల ధారణ ముఖ్య ఉద్దేశమని అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త అన్నారు. శు క్రవారం చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్న అన్నప్రసాద కార్యక్రమాన్ని శుక్రవారం ఆంజనేయులు గుప్త, కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వివిధ దేవత మాల ధారణ స్వాములకు మకర జ్యోతి దర్శనం కు వెళ్లే వరకు ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాదం చేయడానికి ముందుకు వస్తున్న భక్తులను చూస్తుంటే హర్షనీయం అభినందనీయమన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో మాల ధారణ స్వాములు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. మాల ధారణ స్వాములకు చేసే అన్నప్రసాదం ఎంతో



సత్ఫలితాలనిస్తుందన్నారు. అయ్యప్ప మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబి స్తాయన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖ సంతోషా లతో ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నట్లు ఆంజనేయులు గుప్త తెలిపారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం చేయాలనుకునే దాతలు ఆలయ కమిటీని లేదా ఫోన్ :95730 62806, 991-221-4403 ను సంప్రదించాలని ఆంజనేయులు గుప్త సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి భారత్ గ్యాస్ కొనాలంటే వణుకుతున్న మహిళలు

- సేల్స్ మ్యాన్లకు పలు బాధ్యతలు
- సేఫ్టీ పేరుతో ఓటిపి చెయ్యాలి చదువురాని మహిళల పరిస్థితి ఏంటి
- 35 కిలోమీటర్ల దూరం నుంచి భారత్ గ్యాస్ సమయానికి డెలివరీ కాకపోవడంతో మహిళల ఆగ్రహం
- అందుబాటులో భారత్ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలంటున్న పలు గ్రామాల మహిళలు




**మనోహరాబాద్, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి )**

మెదక్ జిల్లా చేగుంట మండల్ నుంచి దాదాపు 35 కిలోమీటర్ల దూరం వరకు దేవి భారత్ గ్యాస్ సరఫరా చేస్తున్నారు. మనోహరాబాద్, మండలంలోని కాళ్ళకల్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో దేవి భారత్ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే పలు గ్రామాలకు భారత్ వంట గ్యాస్ సరఫరా చేసే సేల్స్ మాన్ లకు సేఫ్టీ పేరుతో ఓటీపీ నెంబర్ చూడాలి వంట గ్యాస్ సేల్ బాధ్యత తీసుకొని గ్రామ గ్రామానికి తిరుగుతున్న సేల్స్ మ్యాన్లకు తల నొప్పిగా మారింది. చదువు రాని మహిళల వద్ద ఫోన్ లేకపోవడంతో సేఫ్టీ పేరుతో ఓటీపీ ఎలా చేయాలా అనే సార్ దిగ్బంధంలో తలనొప్పిగా మారిందని దేవి భారత్ గ్యాస్ సేల్స్ మెన్ వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఒక సిలిండర్ పై ట్రాన్స్పోర్ట్ ఛార్జ 20 రూపాయలు ఇస్తూ భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాన్యాలతో తలనొప్పిగా మారిందని పలువురువా పోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మండలంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని పలు గ్రామాల మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్



**బషీరాబాద్ నవంబర్ 29 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష శుక్రవారం రోజు మండల కేంద్రంలో బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు మండల స్థాయి గణిత పోరం కోఆర్డినేటర్ జే రవికాంత్, నాగరాజ్, వీరేశం ,ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం వివిధ గ్రామాల పాఠశాల నుండి 43 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం గర్ల్స్ హైస్కూల్ బషీరాబాద్ సలహేన ఫస్ట్ ప్రైజ్, ఎం అక్షయ సెకండ్ ప్రైస్, భావన థర్డ్ ప్రైస్, తెలుగు మీడియం విద్యార్థులు మంజుల జడ్.పి.హెచ్.ఎస్ఎక్మాయి ఫస్ట్ ప్రైజ్, ప్రశాంతి జడ్పీహెచ్ఎస్ జీవన్గి సెకండ్ ప్రైజ్, వనిత జడ్.పి.హెచ్.ఎస్ మంతట్టి థర్డ్ ప్రైజ్, శ్రావణి జడ్పిహెచ్ఎస్ రెడ్డి ఘనపూర్ థర్డ్ ప్రైజ్, నాగలక్ష్మి జెడ్పిహెచ్ఎస్ జీవన్గి థర్డ్ ప్రైజ్, సలోమి జడ్.పి.హెచ్.ఎస్ గొట్టి గఖుర్ధు థర్డ్ ప్రైస్ జ్, విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా తాహశీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, జిహెచ్ఎం హిరియ నాయక్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, హాజరవడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని టాలెంటు ఎవరి సొత్తు కాదు కాబట్టి మ్యాథమెటిక్స్ కింది స్థాయి నుంచి మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిల్లా పి ఆర్ టి గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, యూటీఎఫ్ బషీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ సుగంధి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీధర్ రెడ్డి, వెంకటేశం, శశివర్ధన్, రవికుమార్, స్వామినాథ్, శ్రీనివాస్, మంజుల విష్ణు ప్రియ లక్ష్మి భాయ్ కవిత రామలక్ష్మి రమ్య మాధురి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో కూరగాయలు కట్ చేస్తున్న విద్యార్థులు

**-హాస్టల్ వార్డెన్ కార్యాలయంలో కనిపించని సీఎం చిత్రపటం**

**తాండూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులచె కూరగాయలు కట్ చేసే దృశ్యం కనిపించింది. పాఠశాలకు వెళ్లాల్సిన ముగ్గురు విద్యార్థులను కూరగాయలు కట్ చేసే పనిని అప్పగించారు. విద్యార్థులకు రాత్రి భోజనం కోసం సిద్ధం చేసేందుకు కూరగాయలు కట్ చేయాల్సి ఉంది. కాని పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు కూరగాయలు కట్ చేస్తుండగా పక్కనే కూర్చున్న కుక్ వారితో ముచ్చటించే పనిలో పడ్డారు. విద్యార్థులు కూరగాయలు ఎందుకు కట్ చేస్తున్నారని ప్రశ్నించగా పొంతన లేని సమాధానమిస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు అక్కడి వంట మనిషి. అస్తవ్యస్తంగా మారినా మరుగుదొడ్ల నిర్వహణ సేఫ్టీ సిలిండర్లు సైతం మూలాన పడేసిన దృశ్యం కనిపించింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అగ్నిని అదుపు చేసేందుకు సేఫ్టీ సిలిండర్లు వాడటం కోసం ప్రభుత్వం వసతిగృహాలకు సరఫరా చేసింది. ఇవేవీ పట్టించుకోని హాస్టల్ వార్డెన్ వసతి గృహంపై నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపించింది. ఇట్టి వసతి గృహం






సైతం తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉండటం కూడ ఆశ్చర్యం కలిగిస్తుంది.

# టీఎంఫ్ మండల స్థాయి - పుల్కల్ గణిత ప్రతిభా పోటీ.




**సంగారెడ్డి జిల్లాపుల్కల్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్29**

పరీక్ష జాతీయ గణిత దినత్సవాన్ని పురస్కరించు కాని జిల్లా స్థాయి గణితం ప్రతిభా పోటీలు బొగుది గుక్రువారం నాడు 2p45 పుల్కల్ నందు మండల స్థాయి గణితం టాలెంట్ టెస్టు నిర్నహంచడు. 9 మండలం యాన అన్ని ఉన్నత పాఠశాలలు కేజీవీబీ మెటల్ .స్కాస్ట్ రెసిడెంటిల్ స్కూల్ 15002 ప్రతి పాఠనాల నుండి ముగ్గురు చూపున హాజరయ్యరు. తెలుగు విరీగం మరియు ఇంగ్లీష్ వగసకి టాలెంట్ టెస్టు నిర్వహించాను .స్థానక ఉన్నత పాఠశాల ఇంచార్జి పు. ఉ . మల్లేశం, పుల్కల్ మండల టీఎంఫ్ అధ్యక్షులు . రాధాకిషన్, మండల టీఎంఫ్ పది వర్మె . మహేనర్ మరియు మండలకి గణిత అందరు పాల్గన్నారు. విజేతలకు బహుమతులు పుదానం చేయడ. జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు ఓ వరం...

**-లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన బండి రమేష్...**



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం, బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డి కి రోడ్డు ప్రమాదం జరగడంతో నిమ్స్ హాస్పిటల్ లోచకిత్స పొందుతున్నారు. వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేసుకోగా వారికి రూ. 2,50,000 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరన ఎల్ఓసి పత్రాన్ని కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి సోదరుడు అభినాష్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరుణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఆపాలి...

- హిందువులు ఐక్యంగా ఉండాలి..
-కార్యక్రమం రేపు ఉంటే (శనివారం)ఈ వాళ్ల అరెస్ట్ ఎందుకు
-విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర దర్మప్రసార్ సహ ప్రముఖ్
-మదురనేని సుభాష్ చందర్




సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 29

విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఆపాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర దర్మప్రసార్ సహ ప్రముఖ్ మదురనేని సుభాష్ చందర్ అన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింసాత్మకమైన దాడులకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో శాంతియుతంగా నిర్వహించే కార్యక్రమానికి వెళ్ళకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కార్యకర్తలను అరెస్ట చేయడం ఎందుకని ప్రశ్నించారు. శనివారం హైదరాబాదులో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి వెళ్ళకుండా ఈ రోజు నన్ను అరెస్ట చేయడం ఎందుకని ప్రశ్నించారు.ప్రతి హిందువు ఐక్య మత్యంగా ఉండాలని రేపు శనివారం హిందువులకు మద్దతుగా నిర్వహించే మానవ హారానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 30న సర్కారు బడులు బంద్-ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్



ఇబ్రహీంపట్నం,నవంబర్ 29(ప్రజాజ్యోతి):

రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 30న సర్కారు బడుల బంద్ కు పిలుపుని స్తున్నట్లు ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల బడుల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు వరుసగా జరుగుతున్నా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా ఏడాది పూర్తికావొ స్తోందని, సమస్యలపై రెగ్యులర్ గా సమీక్షలు చేయట్లే దన్నారు. సీఎం తక్షణమే స్కూళ్లు, గురుకులాలు, కేజీబీవీలు, హాస్టళ్లలోని సమస్యలను రివ్యూ చేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించాలని కోరారు. 30న జరిగే స్కూళ్ల బంద్ కు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్

చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల బందును చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయం అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలలో వరుస ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం సరైనది కాదు ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలో పేతానికి కృషి చేయాలి అని అన్నారు. ప్రభుత్వం విద్యా వ్యాపారి కరణ విద్య ప్రైవేట కరణను ప్రోత్సహిస్తుంది తప్ప ప్రభుత్వ విద్యను పట్టించు కోవడం లేదు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల కు మరుగుదొడ్ల సమస్య అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్య లన్నీ పరిష్కారం చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాడు తుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటు వంటి సమస్యలను పరిష్కరించాలి రేపటి బందును జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.




# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- నెహ్రూ నగర్, గోపినగర్ లలో పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూ నగర్, గోపినగర్ లలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు,తదితర సమస్యలపై ఎలక్ట్రికల్ బృందం,హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, జిహెచ్ఎంసి సంబంధిత అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక వాసులు కార్పొరేటర్ గారికి పలు సమస్యలను వివరించగా ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గోపి నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్ల దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల ఎమ్మెల్యే గారితో,అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని తెలిపారు.డివిజన్ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో కాలనీల వారిగా అభివృద్ధి పనులు చేపడు తున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ వైర్లను ఇండ్లపై వేలాడకుండా సరైన విధంగా సమకూర్చాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి కార్పొరేటర్ గారు ఆదేశించారు. స్థానికవాసులు సీసీ రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారులకు వారి బృందానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కొయ్యాద లక్ష్మణ్ యాదవ్,గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,నెహ్రూ నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫ్ఫర్,బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా,మహేందర్ సింగ్,దస్తగిర్, తుకారామ్, షైక్ రాజాక్, గఫుర్,సాయి కిరణ్ గౌడ్, రంజిత్, యాకయ్య, మల్లేశం, ఉపేందర్,శంకర్ సింగ్, సర్వేష్, విజయ్, హరీష్, ఫక్రుద్దీన్, రమేష్, రవి, రియాజ్, ఖాజా, ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప, గౌసియా బేగం, మేరీ, పుష్ప, అనుపమ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జనకు తరలి రావాలి

- సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్
- మాలల ఐక్యతను చాటి చెప్పాలి
- సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మాచన్నపల్లి రామస్వామి
- దుద్దాగు తలారం గ్రామాలలో మాలల సింహగర్జన పోస్టులు ఆవిష్కరణ

చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):

మాలల సింహ గర్జన సభకు చేవెళ్ల మండలంలోని మాలలు అందరూ ప్రతి కుటుంబం నుంచి భారీగా తరలి రావాలని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా అధ్యక్షులు రామస్వామి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు తలారం గ్రామాలలో డిసెంబరు 1 హైదరాబాదులో జరిగే మాలల సింహగర్జన పోస్టర్ ను కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ మాలల మీద విషం పోస్తున్నారని అన్నారు. మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల, మాల అనుబంధ కులాల సభ్యులందరూ తరలి రావాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను చాటుతూ 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది మన ఆత్మ గౌరవాన్ని అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన సమయమని ఇప్పుడు గాని మనం బయటికి రాకపోతే రాష్ట్రంలో మాలలు నిజంగానే దొంగలు దోపిడీదారులు మను వాదులు అని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నమ్మే అవకాశం ఉందని కావున మాలలు భారీగా తరలివచ్చి మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి దర్శన్, జగన్, దుద్దాగు సుదర్శన్, నరసింహులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం

-అరికట్టాల్సిన అధికారులే అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకొస్తున్నారు...
-అక్రమ నిర్మాణం జరుగుతుందని ఫోటోలతో సహా రుజువు చూపించిన పట్టించుకోని అధికార యంత్రాంగం..
-హై కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు...

బాలానగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :



డబ్లు పి నంబర్ 31963 ఆఫ్ 2024 లో ఇరువర్గాలకు మధ్య ఉన్న భూమికి సంబంధించిన అంశం హై కోర్టులో ఇంకా తేలక ముందే, కేసు నడుస్తున్నా, ఒక వర్గం వాళ్ళు దౌర్జన్యంగా, అక్రమంగా, అన్యాయంగా సంబంధిత భూమిలో ఎటువంటి అనుమతులు పొందకుండానే అక్రమంగా తవ్వుతున్నా కూడా గ్రేటర్ హైదారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మూసాపేట్ సర్కిల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా హై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి బేఖాతర్ చేస్తూ అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని పిటిషనర్ ఎస్.ఎ. అన్వర్ ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఓ ఎస్ నంబర్ 66 - 2023, ఓ ఎస్ నంబర్ 64 - 2023 రెండు సూట్లులో హై కోర్టులో కేసులు నడుస్తూ ఉన్నాయని పేర్కొన్నారు. కోర్టు స్పష్టంగా తన ఉత్తర్వుల్లో ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని చెప్పినప్పటికీ ముసాపేట టౌన్ ప్లానింగ్ ఎసిపి అధికారికి చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదన్నారు. అక్రమ నిర్మాణ దారులతో చేతులు కలిపి పరోక్షంగా సహకరిస్తున్నారని, అక్రమ నిర్మాణ దారులకు రాత్రికి రాత్రే పెద్ద పెద్ద లారీలతో మట్టిని తరలిస్తున్నారు. ఇదే విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోటోలు, వీడియో లతో సహా పంపించామని తెలిపారు. అయినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించు కోవడం లేదని తెలిపారు. ఇదే విషయాన్ని బాలానగర్ పోలీసులకు సైతం చెప్పడంతో, హుటా హుటిన బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను ఫోటోలు, వీడియోలు తీసుకుని వెళ్ళడం జరిగిందని తెలిపారు. భూమికి సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉన్నా కూడా ఒక వర్గం వాళ్ళు దౌర్జన్యం చేస్తూ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అరికట్టాల్సిన అధికార యంత్రాంగం అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారు. ఇక సామాన్యులకు న్యాయం ఎక్కడ జరుగుతుందిని అన్నారు.

# ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి, సాధించింది కెసిఆర్...





-కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేరు..
-కాంగ్రెస్ మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు....
-ఏడాదిపావనలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్
-దీక్ష దివస్ తో గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు.....

కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరో నాయకులు ఉద్యమాలు చేసిన ఉద్యమం కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా ఇంచార్జ స్వామి గౌడ్ హాజరయ్యారు. ప్రతి నియోజకవర్గం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు నేను ఎప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేపట్టలేదని ఎమ్మెల్యేగా గెలిచాక ముఖ్య మంత్రిగా కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అసెంబ్లీలో ఒక బాధ్యతగా కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుకుంటూ రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు చేయాల్సిన అభివృద్ధి పనులను చేపట్టి జరిపించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతున్ని అభివృద్ధి పక్కతోవ పట్టించి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా చేస్తున్న మాయమాటలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎమ్మెల్యేగా తాను నిలబడతానని ప్రతి ఒక్కరూ కష్టపడి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేసుకునే వరకు పోరాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మాజీమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, స్వామి గౌడ్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. దీక్ష - దివస్ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు నాయకత్వంలో నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల నుండి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహిళలు నాయకులు, కార్యకర్తలు అందరు భారీగా తరళి వచ్చి దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేశారు.

## దీక్ష దివాస్ కు బయలుదేరిన ఫీర్జాదిగూడ తెరాస నేతలు



మేడిపల్లి (ప్రజాజ్యోతి) :

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పిలుపు మేరకు పీర్జదిగుడా కార్పొరేషన్ బిఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ లో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమానికి హాజరైన పీర్జాదిగుడా యూత్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి , సతీష్ గౌడ్ ,శంకర్ రావు, రాము , వెంకట్, రామకృష్ణ.శ్రీకాంత్, హాజరయ్యారు.

## విదేశీ విద్యకు వెళ్లేవారిలో హైదరాబాద్ టాప్

-ప్రముఖ విదేశీ విద్య ప్లాట్‌ఫాం లీప్ స్కాలర్ సర్వే-24లో వెల్లడి



LEAPSCHOLAR

ముషీరాబాద్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :

దక్షిణ ఆసియాలో అతిపెద్ద విదేశీ విద్య ప్లాట్‌ఫాం అయిన లీప్ స్కాలర్ సంస్థ తన అప్లికేషన్ బేస్డ్ సర్వే-24ను విడుదల చేసింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డుల్లో చదివినవారి కంటే స్టేట్ సిలబస్‌లో చదివిన విద్యార్థులే విదేశీ విద్యపై ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఈ సర్వేలో తేలిందని లీప్ స్కాలర్ సహ వ్యవస్థాపకుడు అర్ణవ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన మాట్లాడు తూ హైదరాబాద్ నుంచే ఎక్కువ మంది విదేశీ విద్యకు వెళ్తున్నారని, ఆ తర్వాతి స్థానాల్లో బెంగళూరు, ముంబయి, పుణె, విశాఖ పట్నం, లక్నో తదితర నగరాలున్నట్లు పేర్కొన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డులలో చదివినవారికి ఎక్కువగా విదేశీ విద్యకు సంబంధించిన ఆకాంక్షలు ఉంటా యన్న నమ్మకం తప్పని ఈ సర్వే తేల్చింది. విదేశీ విద్యకు వెళ్లేవారిలో 34శాతం విద్యార్థినులేనని చెప్పారు.

## వివాహంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .



కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సంజయ్ గాంధీ నగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ లక్ష్మి కుమారుడి వివాహంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లడ్డు, మంజుల రెడ్డి, న్.ఎం. సి మైనారిటీ ప్రెసిడెంట్ అంజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనాలోచిత నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు

-షాబాద్ మండల మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి
-లగచర్ల భూములపై సర్కారు వెనుకడుగు
-బీఆర్ఎస్ పోరాటం, రైతుల తిరుగుబాటుతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం
-ఇది బీఆర్ఎస్, బాధిత రైతుల విజయం



షాబాద్ ప్రజాజ్యోతి నవంబర్29

అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాసపాలైందని మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని విషయం ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

# ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్

- స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు.
- ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం.
- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్.



మేడిపల్లి (ప్రజా జ్యోతి) :

భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసిన బండి రమేష్



కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ శుక్రవారం కలిశారు. నియోజకవర్గ పరిధిలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై, సమస్యలపై ఇరువురు సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు ఉన్న నాలాను వెడల్పు చేసి రాజీవ్ నగర్, సఫ్దర్ నగర్ తదితర బస్తీలను ముంపు నుండి రక్షించాలని, బాలనగర్ నాలా కు రిటైనింగ్ వాల్ నిర్మించాలని రమేష్ జోనల్ కమిషనర్ కి సూచించారు. బోయిన్పల్లి చెరువును సుందరీకరించాలని కైతలాపూర్ వద్ద రెయిన్బో విస్టా వరకు రహదారిని వెడల్పు చేయాలని, హౌసింగ్ బోర్డ్ లోని వన్ సిటీ వద్ద వరద నీటి కాలువ ఏర్పాటు తొమ్మిదో ఫేసులో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ రమ్య గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు.

## ఐసీఏ రోచ్ డేల్ పయనీర్స్ అవార్డ్ అందుకున్న ఇఫ్కో ఎండీ డాక్టర్ అవస్థికి



ఘట్కేసర్, నవంబర్ (ప్రజా జ్యోతి) :

ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్(ఐసీఏ) యొక్క 2024 రోచ్ ల్ పయనీర్స్ అవార్డును ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్(ఇఫ్కో) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అవస్థీకి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవస్థి మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారత దేశ సహకార ఉద్యమాన్ని ఉద్ధరించే వారి దృష్టిని ముందుకు తీసుకెళ్లడానికి మేము అంకితభావంతో ఉన్నామన్నారు. 2001 అవార్డు గ్రహీత అయిన డాక్టర్ వర్గీస్ కురియన్ తర్వాత ఈ అవార్డును అందుకున్న రెండవ భారతీయ పౌరుడు డాక్టర్ అవస్థి. ఈ మేరకు న్యూ ఢిల్లీలో జరిగిన ఐసీఏ గ్లోబల్ కాన్ఫరెన్స్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐసీఏ అధ్యక్షులు ఏరియల్ గ్వార్కో డాక్టర్ అవస్థికి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఇఫ్కో లిమిటెడ్ అంతర్జాతీయ సహకార కూటమి, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో ఐసీఏ జనరల్ అసెంబ్లీ, గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్ 2024ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం నవంబర్ 30న ముగుస్తుంది. 2000లో స్థాపించబడిన రోచ్డేల్ పయనీర్స్ అవార్డు ఐసీఏ అందించే అత్యున్నత గౌరవం. ఇది రోచ్ల్ పయనీర్స్ స్ఫూర్తితో ఒక వ్యక్తి లేదా ప్రత్యేక పరిస్థితులలో వారి సభ్యత్వానికి గణనీ యంగా ప్రయోజనం చేకూర్చే వినూత్నమైన ఆర్థికంగా స్థిరమైన సహకార కార్యకలాపాలకు సహకరించిన ఒక సహకార సంస్థను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. రసాయన శాస్త్రంలో ఇంజనీర్ అయిన డాక్టర్ అవస్థి 1976లో ఇఫ్కోలో చేరారు. అతని నాయకత్వంలో, సహకార సంస్థ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 292 శాతం మరియు నికర విలువను 688 శాతం పెంచుకుంది. భారతదేశంలోని రైతుల కోసం నానో ఎరువులను విజయవంతంగా ఆవిష్కరించింది. అభివృద్ధి చేసింది. ఈ గుర్తింపు కోసం అంతర్జాతీయ సహకార కూటమికి ప్రపంచ సహకార సౌభ్రాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్చర్ల బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన ట్రైనీ IAS ఆఫీసర్లు

**జడ్చర్ల నవంబర్ 29 (ప్రజాజ్యోతి)**

స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల,జడ్చర్ల లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను అల్ ఇండియా సర్వీసెస్ లో శిక్షణ పొందుతున్న 5 గురు ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు సందర్శించారు. వీరికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య గార్డెన్ లోని వివిధ భాగాలను తిప్పి చూపించారు. గార్డెన్ విద్యార్థులే ఏర్పాటు చేశారని, దాని బాగోగులు కూడా విద్యార్థులే చేసుకుంటున్నారని తెలుసుకున్న ఆఫీసర్లు ఆశ్చర్యచకితులయ్యారు. అతి తక్కువ నీటితో 5 ఎకరాల గార్డెన్ ను పెంచుతున్న తీరును అభినందించారు. గార్డెన్ లోని ఔషదమొక్కలు, అంతరించి పోతున్న అరుదైన మొక్కలను చూసి సంతోషించారు. అదేవిధంగా గార్డెన్ కు అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యా కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రపరచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని, ఇటీవల



జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో పట్టుకున్న పాములను చూసి ఆనందపడ్డారు. విద్యార్థులే పాములను సంరక్షిస్తూ ప్రజలకు మేలుచేయడం చాలా అరుదైన అంశం అని కొనియాడారు. వీటన్నిటికీ కరణభూతమైన డా. సదాశివయ్య ను అభినందించారు. అనంతరం గార్డెన్ లో మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా నర్మద, శ్రీనివాసులు, డా. సదాశివయ్య, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలు సాంస్కృతిక పోటీలను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల నవంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జిల్లా స్థాయి క్రీడలు, సాంస్కృతిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రన్ లోని ఇండోర్ స్టేడియం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, హైదరాబాద్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి యందు సంస్కృతిక మరియు క్రీడలు వాలీబాల్ కబడ్డీ కోకో రన్నింగ్ మొదలైన ఆటల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో బహుమతులతో పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యాక్రమం లో డి.బి.సి.డీ.ఓ. రమేష్ బాబు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, డివైస్ఓ ఆనంద్, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు...





**-చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలి..**

**-జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్ రెడ్డి**

**కల్వకుర్తి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్ రెడ్డి క్రీడాకారిణిలకు సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాలలో సీనియర్ మహిళల జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమం జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కబ్బడి ఎంపికలకు ముఖ్య అతిథిగా లుగా జ, కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి ,జిల్లా క్రీడా అధికారి సీతరాం,మహబూబ్ నగర్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, కబ్బడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్ రెడ్డి, మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. క్రీడాకారుడు శారిరకంగా దృుందంగా ఉంటారు..సీఐ నాగార్జున క్రీడాకారులు ఎల్లప్పుడూ మానసికంగా , శారిరకంగా దృఢంగా ఉంటారని సీఐ నాగార్జున పేర్కొన్నారు.. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే గొప్ప అవకాశాలు వస్తాయని అన్నారు. తాను క్రీడాకారిణిగా 3 ఉద్యోగాలు సాధించననీ పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తే దేశం గర్వించే ఆటగాళ్ళుగా ఎదగవచ్చని సీఐ నాగార్జున పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆటలో అప్రమత్తంగా ఉండాలని సీఐ నాగార్జున సూచించారు. కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ దమయంతి పిడి లు అంజయ్య, పురన్ చంద్, కోచ్ గణేష్, ప్రకాష్ రామన్ గౌడ్ రమేష్ భారతి తదితరులు పాల్గొన్నారు..

# పోయిన ఫోన్ ను బాధితునికి అందించిన సీఐ నాగార్జున



**కల్వకుర్త, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి) :**

పోయిన మొబైల్ ఫోన్ పొందడానికి సీఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని సీఐ నాగర్జున తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో బాధితునికి పోయిన మొబైల్ పోన్ ను సీఐ నాగార్జున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయినటువంటి ఫోన్ బాధితునికి అప్పగించడంతో పాటు సెంట్రల్ ఏక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి ఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని వివరించారు. మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన వాసి శేఖర్ గౌడ్ మొబైల్ ఫోన్ నవంబర్ 11న పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, (సిఈఐఆర్) అప్లికేషన్ ద్వారా నూతన టెక్నాలజీని ఉపయోగించి కానిస్టేబుల్ సహాయంతో మొబైల్ ఫోన్ ని గుర్తించి స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తికి అందించామన్నారు. ఫోన్ వెతికి అందించినందుకు అతను కృతజ్ఞతలు తెలియజేశారని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**కల్వకుర్తి, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి) :**

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఇద్దరికీ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న తర్నికల్ తండాకు చెందిన ఇస్లావత్ పత్య, అలాగే కార్వంగా గ్రామానికి చెందిన పోలేపల్లి కుర్మయ్య లు పట్టుబడినట్లు తెలిపారు. అయితే ఈ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. విచారణ అనంతరం ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయలు ఫైన్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపకూడదని, వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## కొండపోచమ్మ హూండీ ఆదాయం రూ.8,33,393

**జగదేవపూర్ నవంబర్ 29(ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హూండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. భక్తులు వివిధ కనుకల రూపంలో అమ్మవారికి హూండీ లో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి 130 రోజులకు గాను రూ.8,33,393 హూండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో రవి కుమార్, దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ రంగా రావు తెలిపారు. అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజీత రమేశ్, డైరెక్టర్ లు చెక్కల నరేశ్, ఆగమల్లు, కోట ఆశయ్య, ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య,పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్దన్ ఉన్నారు.

# "పిడిఎస్" బియ్యం పట్టివేత

**– రెవెన్యూ అధికారులు**



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ రెవెన్యూ అధికారులు పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4,5 వార్డులలో ఆటో వ్యాపారి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐ–2 సిద్దిరాం రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని తాసిల్దార్ కార్యాల యానికి తరలించారు. శ్రీనివాస్ తాసిల్దార్ నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ అడగగా పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నది వాస్తవమేనని పట్టుకున్న బియ్యాన్ని పరిశీలించడానికి సివిల్ సప్లై అధికారులను సంప్రదించి బియ్యాన్ని పరిశీలించి, ఒకవేళ పిడిఎస్ బియ్యం కాకపోతే ఆటోను వదిలి పెడతామన్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. తాసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ మహేష్, ఆర్ఐ–2 సిద్దిరాంరెడ్డి ఉన్నారు.

# పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని విజయవంతం చేయండి

**–రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ ముదిరాజ్**



**అందోలు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వచ్చేనెల 1వ తేదిన 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బి. నారాయణ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు చౌటకూర్ మండలం కోర్పోలు గ్రామంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వర్ధంతి సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజు నాయకులు పులిమామిడి రాజు, నీలం మధు, సఫాన్ దేవ్, టప్ప కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ లోని పోలీసు అధికారులకు కూడా సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని ముదిరాజు బంధువులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోర్పోల్ గ్రామ ముదిరాజు అధ్యక్షులు సుగుణయ్య, తదితరులు ఉన్నారు.

# రుద్రేశ్వరాలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని శ్రీ రుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గురుకులాల్లో, ప్రభుత్వ హాస్టల్లో ఎక్కడైన ఫుడ్ పాయిజన్ జరిగితే దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, విద్యార్థులకు సంభందించిన ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నట్లు అనిపిస్తే ప్రతిపక్ష పార్టీలు మా దృష్టికి తీసుకురావాలని అంతే గాని హాస్టల్ల ముందుకు పోయి రాద్ధాంతం చేస్తే ఊరుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు, డిసిసి ప్రెసిడెంట్ తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంటలెక్చువల్ కమిటీ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్, కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, కుకునూరు పల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్క సతీష్ గౌడ్, నాయకులు మల్లికార్జున్, చిరంజీవి, కనక రాములు, సుదర్శన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో అధిక ప్రయోజనం

**– ఏఓ వసంతరావు**

**జగదేవపూర్ నవంబర్ 29(ప్రజాజ్యోతి)**

ఆయిల్ పామ్ పంట సాగు తో అధిక ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలం తీగల్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ పామ్ పంట లో అంతర పంటలుగా కూరగాయలు ఆకుకూరలు సాగు చేస్తున్న రైతు మల్లేశం తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు 80–90 శాతం, ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతంపై డ్రిప్ పరికరాలు అందిస్తారని అలాగే మొక్కలపై 90 శాతం సబ్సిడీ పై అందించటం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమై మొక్క 30 నెలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ గుత్తుల ను తప్పనిసరిగా తొలగించాలని తద్వారా చెట్ల యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుందని, తద్వారా 36 నెల వయసులో గెలలు బరువు బాగా వస్తుందన్నారు. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడి పొందవచ్చు అని ఐదేళ్ల తర్వాత ఆయిల్ పామ్ లో కోకో పంట కూడా వేసుకోవచ్చు అన్నారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను రూ. 19,600 వరకు ఉందని దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలుగా మొక్కజొన్న, వేరుశనగ, పత్తి మరియు కూరగాయలు అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కవిత, భాను ప్రకాష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా





**–నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి.**

**నారాయణఖేడ్:**

నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నగల్ గిద్ద మండల పరిధిలోని కరముంగి గ్రామం లో శుక్రవారం నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం మరియు బీసీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే. అనంతరం గ్రామం లోని నూతనంగా ఏర్పాటుచేసిన నర్సరీనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గ్రామాలలోని రోడ్లను అధ్వానంగా తయారుచేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచిన్న గుంతలను కూడా పూడ్చలేదు కావున మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలకు రోడ్లను మరియు గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను అందించే గొప్ప కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండె రావు పాటిల్,విఠల్ రావు పాటిల్,అనిల్ పాటిల్, మాజీ సర్పంచ్లు,శ్రీకాంత్ చైర్మెన్,మరియు మండల అధికారులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

-సిఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
-అందోల్ ఎంఆర్ సి వద్ద నిరసన కార్యక్రమంలో సిఆర్పి శ్రీనివాస్

అందోలు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగ జేఏసీ నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేసారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అందోల్ ఎంఆర్ సి వద్ద శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిఆర్పి శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అది తక్షణం వీలుకాని పక్షంలో వెంటనే పే స్కేల్ అమలు చేస్తామని అప్పటి మా హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో నిరసన బాట పట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, సంవత్సరం పూర్తి కావస్తున్నా మాకు ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేరలేదని వెంటనే మాకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేసారు. మా హక్కుల కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మా నిరసన కార్యచరణలో భాగంగా



అందోల్ మండల వనరుల కేంద్రంలో ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఆర్ సి దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈనెల 18న విద్యాశాఖ కమిషనర్ కి సమ్మె నోటీసు అందజేసిన విషయాన్ని గుర్తుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్ల అమలుకు చర్యలు చేపట్టకపోతే పక్షం రోజుల తర్వాత ఏ క్షణం నుంచి అయిన సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. మా డిమాండ్ల సాదనలో భాగంగానే అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం అందోలు ఎంఆర్సి వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎంఐఎస్ ఆనంద్ ఆంజనేయులు, సిఆర్పి లు శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శంకరమ్మ, పిటిఐలు లు నాగేందర్, శ్రీధర్, యాదయ్య, బాలరాజ్, గంగారం, కెజిబివి సిఆర్టిలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నారాయణఖే నియోజకవర్గం పెద్దశంకరంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయితీలో పెద్ద ఎత్తు నా అభివృద్ధి పనులకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ తో కలిసి శకుంస్థాపన చేశారు. చిలపల్లి,రామోజీ పల్లి, సంగారెడ్డిపేట, జూకల్, మద్దట్ పల్లి,మూసాపేట్, ఉత్తులూరు,బూరుగుపల్లి, ఇసుక పాయతండా, బద్దారం, గొపని వెంకటాపూర్, వీరోజిపల్లి, భుజరాంపల్లి, గ్రామాల్లో పనుల జాతర ద్వారా సిసి రోడ్లు, మురికి కాలువలు, గ్రామపంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి హామీకి కట్టుబడి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందన్నారు. 48 గంటల్లో 6గ్యారెంటీలో రెండు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. త్వరలోనే రైతుభరోసా పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని



పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫిక్ ఉన్నిస, ఎస్ఐశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, నారాగౌడ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భవాని నరసింహ చారి, సంగమేశ్వర్, అలుగుల సత్యనారాయణ, ఆర్యన్ సంతోష్ కుమార్, దేవేందర్, పెర్మల్ గౌడ్, కుంట్లరాములు, రాజు నాయక్, అంజిరెడ్డి, సాయి రెడ్డి, లక్ష్మణ్ అమ్ము బాయ్ తదితరులు పాల్గొన్నారు..

# దీక్ష దివస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి పార్టీ సంగారెడ్డి కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమంలో నాడు కెసిఆర్ ఉద్యమానికి తెర లేపిన సారథ్యం కెసిఆర్ ఆనాడు దీక్ష దివాస్ కార్యక్రమం ఒక్కటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆనాడు ప్రాణాలకు తెగించి సిద్దిపేట సమీపంలో రంగదాంపల్లి దగ్గర కెసిఆర్ గారి నినాదం తెలంగాణ వాలే జాగో ఆంధ్ర వాలే బాగో, తెలంగాణ జైత్రయాత్ర లేదా కెసిఆర్ శవయాత్ర కేసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడు అని నినాదాలు ఇచ్చారు,అని గుర్తు చేశారు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గుర్తు, చేశారు కెసిఆర్ గారు 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను సాధించి దానిని10 సంవత్సరాలు బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని నంబర్ వన్ రాష్ట్రం చేశారు అని తెలిపారు.ఆనాడు మ నారాయణఖేడ్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో అప్పటి ఎమ్మెల్యేలు ఎంపీలను తెలంగాణ కోసం ప్రజలు ఉడికించారని గుర్తు చేశారు ఉద్యమ స్ఫూర్తితో ఈరోజు వారు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకపోతే ఈరోజు కూడా ఎంపీ ఎమ్మెల్యేలను




ప్రజలు గ్రామాలలో నుండి ఉడికించి కొడతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతప్రభాకర్ గారు జిల్లా ఇన్చార్జ్ దేవి ప్రసాద్ గారు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజు జయపాల్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ గారు,డి ఎం ఎస్ చైర్మన్ శివకుమార్ గారు,మాణిక్య ముదిరాజ్ గారు, ఆదర్శ్ రెడ్డి గారు, తాజా ఎంపీపీలు,తాజా ఎంపీటీసీలు, తాజా సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ



కొడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 29 మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం రోజున నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య కళాశాల ఉపన్యాసకుల బృందం ఆవిష్కరించారు అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు గిరిధర్ దుర్గయ్య చంద్రయ్య శ్రీనివాస్ భాస్కర్ లక్ష్మారెడ్డి లత షబ్బీర్ లైబ్రేరియన్ మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనకు ముఖ్య అతిథి జహీరాబాద్ ఎంపీ

జహీరాబాద్, నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండలంలోని ప్యారవరం గ్రామ శివారులో ఉన్న వాగుపై రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ కెనరా బ్యాంక్ పక్కన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయనున్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి. వర్యులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు.

## కేతకి ఆలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

జహీరాబాద్, నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండల కేంద్రంలోని మహా పుణ్య క్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలను పూజాదారులు నిర్వహించారు. చతుర్థి సందర్భంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి పంచ మృతాలు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువకుడు

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 29 యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన శివ్వంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది,శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన సుక్క కృష్ణ చిన్న కుమారుడు సుక్క స్వామి ప్రదీప్ (18),శుక్రవారం ఉదయం ఇంట్లోని బాత్రూం లో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుక్క స్వామి ప్రదీప్ తూప్రాన్ లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు,గతంలో తన తలకు గాయం కావడంతో బ్రెయిన్ లో బ్లడ్ ప్లాట్ అయిందని దానివల్ల అతడు అప్పుడప్పుడు డిప్రెషన్ లోకి పోతుంటాడని,శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నట్టు వారి తండ్రి సుక్క కృష్ణ ఫిర్యాదు చేసిండు అని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు,

## "చలో మహబూబ్ నగర్ రైతు పండగ సభ ను విజయవంతం చేయాలి

### -మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి )



మహబూబ్ నగర్ లో శనివారం నాడు జరిగే రైతు పండగ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కోరారు.పార్టీ ఆధ్వర్యంలో ఉదయం కొల్చారం మండల కేంద్రం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పిలుపుమేరకు కొల్చారం మండలం నుండి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. గడిచిన సంవత్సర కాలంలో ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు 54 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు .కావున ఈ రైతు పండగ ఇందిరమ్మ రాజ్యంలో ఈ ప్రజా ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు తెలంగాణ ప్రజలు జేజేలు పలుకుతూ జరగబోయే రైతు పండుగ సభను విజయవంతం చేయలన్నారు.ఉదయం 8 గంటలకు కొల్చారం మండల కేంద్రం నుంచి ఏవో శ్వేతాకుమారి మరియు మన నోడల్ ఆఫీసర్ అయిన బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులం అందరం కలిసి అట్టి సభకు బయల్దేరి రేవంత్ రెడ్డి కి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నాను.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి అలాగే మాజీ ఎమ్మెల్యే మదర్ రెడ్డి పాల్గొననున్నారు. రేపు ఉదయం నర్సాపూర్ అసెంబ్లీ తాలూకా పరిధిలోని ఎనిమిది మండలాల నుండి వచ్చే రైతులు నాయకులు వారి ఆధ్వర్యంలో మహబూబ్నగర్లో జరుగు సభకు బయలు దేరనున్నట్టు పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న చండి ఉన్నత పాఠశాల విద్యార్థులు



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 29

జిల్లా వ్యాప్తంగా నవంబర్ 29,30 తేదీలలో మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ పాఠశాల లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చండి ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థులు అమృత, శ్రీవాణి లు పాల్గొన్నారు.తక్కువ ఖర్చు తో వినికిడి సామర్థ్యాన్ని పరీక్ష చేసే పరికరాన్ని గైడ్ టీచర్ దయానంద్ రెడ్డి సూచనలతో తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శన రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామారావు, అరుణ, రోజ్ మేరీ, సంతోష్ కుమార్, గౌరీ శంకర శర్మ,షాబుద్దీన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ప్రతిభను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) 29.11



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు. జిల్లాస్థాయి ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా నిర్వహణ మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శన ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిష్కారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడు తాయన్నారు.ఇన్స్ పైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత-53 సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనా-48, ఇన్స్ పైర్ -36 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.నేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని,అదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు.విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు.సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలన్నారు.అంతకముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,టి ఎన్ జిఓ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్,ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు అంకితభావానికి మారుపేరు నాగరాజు గౌడ్

- ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )29.11. 24




విధుల యందు, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.శుక్రవారం మెదక్ పట్టణం మాయ గార్డెన్ లో బీసీ సంక్షేమ అధికారిగా మెదక్ జిల్లాలో పనిచేసే నేడు పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు.కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజు గౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు. అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమెంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ కు టీఎన్జీవోస్, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జాముల నాయక్ , మత్స్య శాఖ అధికారి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టొరెంటో గ్యాస్ ఏజెన్సీ పైప్ లైన్ తవ్వకా లను నిలిపివేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయ్యాలి

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )



కోహిర్ మండల పరిధిలోని మద్రి గ్రామ శివారు పొలల నుంచి గ్రామానికి అనుకోని టొరంటో గ్యాస్ ఏజెన్సీ వారు రాత్రికి రాత్రి పైప్ లైన్ కనెక్షన్ ఇస్తున్న విషయాన్ని గ్రహించి గతకొద్ది రోజులుగా నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ కార్యాలయంలో మద్రి గ్రామస్తులు టొరెంటో గ్యాస్ ఏజెన్సీ అక్రమ తవ్వకాలను నిలిపి వేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయ్యా లని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ గ్రామస్తులతో కలిసి టొరెంటో గ్యాస్ పనులు జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులకు అండగా నిలిచి ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉన్నత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకొంట మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోహిర్ అధ్యక్షుడు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అర్షద్ అలీ, వైస్ ఎంపిపి షాకిర్ అలీ, ఎంపిటిసి అబ్దుల్ హస్సన్ జావిద్, మల్లన్న పాటిల్, సంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి నర్సింలు, మొహమ్మద్ ఎక్బాల్, వినోద్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు పబ్బతి రాకేష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీక్షా దివస్ మెదక్ గడ్డపైకి తరలి వచ్చిన గులాబీ శ్రేణులు





**– తెలంగాణ తల్లి చిత్రపటానికి అమరవీరుల స్తూపానికి పూలమాలతో ఘనంగా నివాళులు**
**– కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

మెదక్ (ప్రజాజ్యోతి)

శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి.జగపతి మల్లికార్జున గౌడ్, నాయకులు తిరుపతి రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. అంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి 'దీక్షా దివాస్'ను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి, చిత్రపటానికి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు పాలాభిషేకం చేశారు, దీక్ష దివాస్ వద్ద ఉద్యమం సమయంలో చేసిన పోరాటాల చిత్రపటాల గ్యాలరీని ప్రారంభించి ఫోటోలను వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లాడారని అన్నారు. 2009లో నవంబర్ 29న 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అన్న దృఢ సంకల్పంతో ఆమరణ నిరాహారదీక్షకు నాటి తెలంగాణ ఉద్యమ నేత, నేటి మాజీ సీఎం కేసీఆర్ పూనుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు . కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నాడు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి.. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగానికి తెగించిన సందర్భాన్ని తెలంగాణ గడ్డ ఎన్నటికీ మర్చి పోలేదన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివాస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందని తెలిపారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి. జగపతి మల్లికార్జున గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి, నాయకులు కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్లు. కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్ అహ్మద్ ,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, భీమరి కిషోర్, జయరాజు,మాజీ కౌన్సిలర్ చంద్రకళ,మెదక్ నర్సాపూర్ నియోజక వర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ లు మాజీ జెడ్పీటీసీలు ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం**
**-లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: రామకోటి రామరాజు**

రాయపోల్ నవంబర్ 29 ప్రజా జ్యోతి



శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు జన్మదినం సందర్భం గా శు క్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యం లో రామకోటి రామరాజును శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణి కార్య క్రమంలో రామకోటి రామరాజు పాల్గొని అందరికీ అల్పాహారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. సేవా చేయడం అందరికీ సాధ్యం కాదని మనసున్న మహారాజులకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, సామజిక కార్యకర్త సాధక్ పాషా, రాము లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తాండూర్ నవంబర్ ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం గాంధీచౌక్ వద్ద పట్టణానికి చెందిన డాక్టర్ సంపత్ కుమార్ నూతనంగా నిర్మించిన దుకాణ సముదాయంను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునీత, డాక్టర్ సంపత్ కుమార్ దంపతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు సుదన్ రెడ్డి , పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్, తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అభిబ్ లాలా, తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ మణిపురం రాము,తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సింలు, రొంపల్లి సంతోష్, లింగదల్లి రవికుమార్ , అక్బర్ బాబా, శ్రీనివాస్, ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి



రాయపోల్ నవంబర్ 29 ప్రజా జ్యోతి

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని ఎస్ఎస్ఏ సంఘం మండల అధ్యక్షుడు మాసాయిపేట యాదగిరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రాయపోల్లో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి ,నాగరాజు లకు భోజన విరామ సమయంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి సమగ్ర శిక్షలో చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమను శాశ్వత ఉద్యోగులుగా మార్చి తమ జీవితాలను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు ఎల్లా గౌడ్ స్వామి, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఎస్ఐకి సన్మానం



బషీరాబాద్ నవంబర్ 29 ప్రజాజ్యోతి

బషీరాబాద్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గఫార్ శుక్రవారం రోజు వికారాబాద్ ఎస్పీ ఆఫీసుకు బదిలీ అయినారు. ఈ సందర్భంగా ఎస్సై గఫర్ కుఏఎస్ఐ, వారి సిబ్బంది వీడ్కోలు పలికి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంలో ఎస్సైగఫర్ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో నాకు సహకరించినటువంటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, ఏఎస్ఐ నారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గనిత పరీక్షలు

కుల్కచర్ల, నవంబర్ 29, ప్రజా జ్యోతి

మండల గణిత స్థాయి నిర్ధారణ పరీక్షలకు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని కుల్కచర్ల బాయ్స్ హై స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ అంజలయ్య అన్నారు.. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ మండల స్థాయి గణిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిభ పోటీల్లో తెలుగు మీడియంలో పల్లవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపహాడ్, అశ్విని జడ్పీహెచ్ఎస్ సాల్వీడ్, చరణ్ జడ్.పి.హెచ్.ఎస్ (బాలురు) కుల్కచర్ల మరియు ఇంగ్లీష్ మీడియం లో శ్రీజ జడ్.పి.హెచ్.ఎస్( బాలికలు) కుల్కచర్ల, రాకేష్ జడ్పీహెచ్ఎస్ ముజాహిద్పూర్, శృతి జెడ్పిహెచ్ఎస్ పుట్టపహాడ్, టి జి టి డబ్ల్యూ ఆర్ పాఠశాల బండవెల్కిచెర్ల నుండి కే. శ్రీకాంత్, వి.జగదీష్, ఈశ్వర్ విద్యార్థులు విజయం సాధించారు. బండవెల్కిచెర్ల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శరత్ చంద్ర, ఇప్పాయిపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాండురంగయ్య,టి పి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా నాయకులు అచ్చన్న, మల్లేశం, మండల పరిధిలోని గణిత ఫోరం ఉపాధ్యాయులు, మరియు సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు మధ్యాహ్న భోజనం అందించాలి

**-ఎంపీడీవో విజయలక్ష్మి**



మోమిన్ పేట్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)

విద్యతో పాటు మధ్యాహ్న భోజనం సరైన సమయానికి విద్యార్థులకు అందించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ఎంఈఓ మెడికల్ ఆఫీసర్ ఆర్ ఐ గోవర్ధన్ విఆర్ఓ నర్సింలు పరిశీలించారు మోమిన్ పేట్ మండల పరిధి లోని ఎనుక తల గ్రామంలో ప్రైమరీ స్కూల్ ను ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్లో చదువుకునే విద్యార్థులకు దీటుగా చదువు అందించాలని ఉన్నారు అధికారులు పిల్లలతో భోజనం చేయడం జరిగింది మధ్యాహ్న భోజనం సరైన సమయానికి ఇవ్వాలని ఆమె అన్నారు పిల్లల పైన ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది ఉపాధ్యాయులు సమయాన్ని పాటించాలని చెప్పడం జరిగింది సమయాన్ని పాటించక పోతే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు ఉపాధ్యాయులు సరియైన సమయానికి పాఠశాలలో విధులు నిర్వహించాలని కోరారు కార్యక్రమం లో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సామాజిక ఆర్థిక పరిస్థితుల విశ్లేషణకే సమగ్ర కుటుంబ సర్వే

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(ప్రజా జ్యోతి):

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కలెక్టర్ ఎన్యుమరేటర్ కు పూర్తి సమాచారాన్ని ఇచ్చి, స్వయంగా ఫారం పిలప్ చేసి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరి స్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో కుటుంబ సర్వే పూర్తయిందని, డేటా ఎంట్రీ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో డేటా ఎంట్రీని చేపట్టినట్లు అలాగే మునిసిపాలిటీ లలో డాటా ఎంట్రీ ని చేసేందుకు కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ తో పాటు ఏనుమరేటర్లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో కూరగాయలు కట్ చేస్తున్న విద్యార్థులు

**-హాస్టల్ వార్డెన్ కార్యాలయంలో కనిపించని సీఎం చిత్రపటం**




తాండూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులచె కూరగాయలు కట్ చేసే దృశ్యం కనిపించింది. పాఠశాలకు వెళ్లాల్సిన ముగ్గురు విద్యార్థులను కూరగాయలు కట్ చేసే పనిని అప్పగించారు. విద్యార్థులకు రాత్రి భోజనం కోసం సిద్ధం చేసేందుకు కూరగాయలు కట్ చేయాల్సి ఉంది. కాని పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు కూరగాయలు కట్ చేస్తుండగా పక్కనే కూర్చున్న కుక్ వారితో ముచ్చటించే పనిలో పడ్డారు. విద్యార్థులు కూరగాయలు ఎందుకు కట్ చేస్తున్నారని ప్రశ్నించగా పొంతన లేని సమాధానమిస్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు అక్కడి వంట మనిషి. అస్తవ్యస్తంగా మారినా మరుగుదొడ్ల నిర్వహణ సేఫ్టీ సిలిండర్లు సైతం మూలాన పడేసిన దృశ్యం కనిపించింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అగ్నిని అదుపు చేసేందుకు సేఫ్టీ సిలిండర్లు వాడటం కోసం ప్రభుత్వం వసతిగృహాలకు సరఫరా చేసింది. ఇవేవీ పట్టించుకోని హాస్టల్ వార్డెన్ వసతి గృహంపై నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపించింది. ఇట్టి వసతి గృహం సైతం తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉండటం కూడ ఆశ్చర్యం కలిగిస్తుంది.

# ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(ప్రజా జ్యోతి):

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిడిఎంఎ ప్రధాన కార్యాలయం నుండి పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవి ప్రజాపాలన విజయోత్సవాలపై అదనపు కలెక్టర్లు, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో 2కె రన్ నిర్వహించాలన్నారు.మున్సిపాలిటీ పరిధిల్లో సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదే విధంగా విద్యుత్తు దీపాలతో ప్రధాన కూడళ్ళు, కార్యాలయాలను అలంకరి ంచాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాల గ్రూపులకు రుణాల చెక్కులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య, బలరాం నాయక్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు వెంకటేష్, రాజేంద్రప్రసాద్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

## వార్షిక క్రైమ్ రివ్యూ లో భాగంగా వికారాబాద్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.నారాయణరెడ్డి

**-ఐపీఎస్ మోమిన్పేట్ సర్కిల్ ఆఫీసుని కు వచ్చి తనిఖీ చేయడం జరిగింది.**




మోమిన్ పేట్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)

ఇట్టి తనిఖీ లో భాగంగా గత మూడు సంవత్సరాల లో నమోదు అయినటువంటి వివిధ కేసులను మరియు ఆఫీసు యందు నిర్వహిస్తున్న పోలీసు సంబంధిత రికార్డులను తనిఖీ చేయడం జరిగిందిగత మూడు సంవత్సరాల తో పోల్చగా ఈ సంవత్సరం మర్డర్ కేసుల సంఖ్య పెరిగిందని మరియు రాబరీ, డికాయిటీ, రేప్ కేసులు తక్కువగా నమోదు అయినవి అని పేర్కొనడం జరిగింది. అదే విధంగా ఈ సంవత్సరం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ యొక్క పనితీరు మెరుగ్గా ఉన్నది అని తెలపడం జరిగింది మరియు గంజాయి - డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉన్నట్లయితే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం సైబర్ క్రైమ్ నేరాల సంఖ్య పెరిగిందని ఇట్టి విషయంలో తగిన విధంగా పోలీస్ తరపున న్యాయం జరుగుతుందని ప్రజలందరూ సైబర్ క్రైమ్ సంబంధిత సమస్యలు ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా పేర్కొనడం జరిగింది. అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాలలో డబ్బులు కోల్పోయిన వారికి తిరిగి బ్యాంకుల నుండి వచ్చేలా చేసినటువంటి మోమిన్ పేట్ సిఐ శ్రీ నవీన్ కుమార్ నిప్రశంసించడం జరిగింది.వచ్చే నెలలో లోక్ అదాలత్ ఉన్నదని ఇట్టి లోక్ అదాలత్ జరుగుతున్న విషయాన్ని, దాని ప్రాముఖ్యతని ప్రజలందరికీ తెలియజేసి లోక్ అదాలత్ ని విజయవంతం చేయవలసిందిగా సిఐ మోమిన్ పేట్ గారికి తెలియజేయడం జరిగింది.సర్కిల్ ఆఫీస్ నందు నిర్వహిస్తున్న గన్ లైసెన్స్ రిజిస్టర్ ని తనిఖీ చేసి గన్ లైసెన్స్ హోల్డర్లని చెక్ చేయవలసిందిగా సిఐ గారిని ఆదేశించడం జరిగింది మరియు ఎలక్షన్ సమయంలో అవి డిపాజిట్ అయ్యేలా చూడమని తెలపడం జరిగింది. పెట్రోల్ పంపు లైసెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేసి అన్ని పెట్రోల్ పంపులను తనిఖీ చేసి సంబంధిత పెట్రోల్ పంపు హోల్డర్లతో మాట్లాడి సిసి కెమెరాలను రోడ్డు వైపుగా, మరియు పెట్రోల్ పంపు ఏరియాలో ఏర్పాటు చేయవలసిందిగా సిఐ గారిని ఆదేశించడం జరిగింది. మొహరం,రంజాన్,గణేష్ చతుర్థి, హనుమాన్ జయంతి పండుగల సమయంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడవలసిందిగా మోమిన్పేట్ సిఐ గారిని ఆదేశించడం జరిగింది. మోమిన్పేట్ సర్కిల్ ఆఫీసు నందు అన్ని రకాల రికార్డులను మరియు కేసుల యొక్క సిడి ఫైల్ లను తనిఖీ చేసిన తర్వాత సీఐ శ్రీ నవీన్ కుమార్ గారిని ప్రశంసిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న 100 నంబర్ కి ఫోన్ చేయవలసిందిగా మరియు ఎటువంటి సమస్య ఉన్న పోలీస్ స్టేషన్ కి రావలసిందిగా పేర్కొనడం జరిగింది. అదేవిధంగా వారికి పోలీస్ స్టేషన్ నందు తగిన న్యాయం జరగనిచో ఉన్నతాధికారులను సంప్రదించవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఇట్టి ఆర్థిక తనిఖీలో భాగంగా వికారాబాద్ డిఎస్పి శ్రీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి మోమిన్ పేట్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మోమిన్ పేట్ సర్కిల్ ఆఫీస్ కి రావడం జరిగింది.

# కెసిఆర్ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్టానికి అంకురార్పణ ఏర్పడింది






**-దీక్షా దక్షుడు కెసిఆర్**

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి):**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షా దక్షుడని ఆయన చేసిన నిరాహార దీక్ష తో తెలంగాణ రాష్ట్రానికి అంకురార్పణ ఏర్పడిందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో గల బీఅర్ఎస్ భవన్ (బిఅర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం) నందు దీక్ష దివాస్ ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ముందుగా జిల్లా కేంద్రంలోని ఎన్ టిఆర్ చౌరస్తా సమీపంలో గల అమరవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేసి, కేసిఅర్ చిత్ర పఠానికి పాలాభిషేకం చేసారు. దీక్ష దివాస్ లో భాగంగా ఆనాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకునెందుకు బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఉద్యమ కాలం నాటి ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యమ కారులు, బిఅర్ఎస్ పార్టీ నాయకులు అందరు పార్టీ కార్యాలయం లో కలుసుకుని ఆరోజు నాటి స్మృతులని గుర్తుచేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అంటూ పంతం పట్టి నవంబర్ 29 ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకురార్పణ చేశారని, ఈ రోజుని దీక్ష దివాస్ గా జరుపుకుంటున్నామని అందరికి తెలియజేయాలని కోరారు. ఆనాటి కెసిఆర్ నిస్వార్ధ ఉద్యమ నేపథ్యం నేటి యువత అందరికి తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని ఇక ముగిసిందని త్వరలో మళ్ళీ బిఅర్ఎస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. సమావేశం చివర్లో ఉద్యమ కారులందరికి సన్మాన చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**- పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యేలు**

**కొడంగల్ నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని గుర్తు చేసుకుని తెలంగాణ ఆవిర్భావం వరకు సాగిన ఉద్యమం ప్రస్థానాన్ని పూర్తిచేస్తూ, కొడంగల్ నియోజకవర్గం నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను మల్లొకసారి గుర్తు చేసుకోవడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు వాహబ్, భీములు, మెట్లకుంట సలీం, సముద్రమ్మ,సలాం, మహేందర్, మడిగా శ్రీనివాస్, సోమనాథ్ లను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, మాజీ బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్ చేతుల మీదుగా సన్మానించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది.



అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఎవరైతే కీలక పాత్ర పోషించారో వారి సంక్షేమానికి సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు కార్డులను ఇచ్చి వారి సంక్షేమానికి అందరు కృషి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ బిఆర్ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, మధుసూదన్ యాదవ్, కోట్ల కోట్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, నారాయణరెడ్డి, రవీందర్ చారి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్షా దీవాస్

**- తెలంగాణ గడ్డ మీద, చేరిపేయ లేని పేరు కేసిఆర్**

**-పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**పరిగి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ వచ్చుడో , కెసిఆర్ సచ్చుడో అని నినాదం ఇచ్చి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిడానికి గొప్పదినంగా దీక్ష దివస్ నవంబర్ 29 సందర్భంగా వికారాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ల చేతుల మీదుగా తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఎవరైతే కీలక పాత్ర పోషించారో వారి సంక్షేమానికి సంబంధించి ఒక బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు కార్డులను ఇచ్చి వారి సంక్షేమానికి అందరు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు , మాజీ జడ్పీటీసీలు మాజీ ఎయంసి చైర్మన్ లు ప్రజా ప్రతినిదులు ఉద్యమ కారులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ వృత్తి విద్యపై విద్యార్థులకు అవగాహన

**-వృత్తివిద్య కోర్సులతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు**

**-పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**




**తాండూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి :**

ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యార్థులకు మంచి భవిష్యత్తు నిచ్చే వృత్తి విద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించింది . దీంతో తాండూర్ మండలం (జిన్గూర్తి గేట్ సమీపంలో)లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులను ఒకేషనల్ ఇంచార్జి ఉపాద్యాయురాలు సుష్మా క్రాంతి నేతృత్వంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఆదేశాను సారం తాండూర్ పట్టణానికి వృత్తివిద్య కోర్సులలో భాగంగా ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ కు సంబంధించిన వాటిని స్వయంగా పరిశీలించడం కోసం వెళ్ళామని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ వృత్తివిద్య శిక్షణ పొందిన విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల అభిష్టానికి పెద్దపీట




**కొడంగల్ నవంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజక వర్గంలోని దుద్యాల మండలం లగచర్ల రోటి బండ తండా తదితర గ్రామ పంచాయతీ లలో ఫార్మా కంపెనీల కోసం భూమి సేకరించడాన్ని ఎనిమిది నెలలుగా రైతులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడంతో భూమి కోల్పోతున్న రైతులు తమ ఆవేదన ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో అధికారులపై దాడులు రాష్ట్రంలో తీవ్ర సంచలనంగా మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఆలోచించి ప్రజ రైతుల అభిప్రాయానికే పెద్ద పీట వేస్తూ లగచర్ల తదితర గ్రామాలలోని భూమి కోల్పోతున్న రైతుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ భూ సేకరణ చట్టం 2013 లోని సెక్షన్ 93 ప్రకారం భూ సేకరణ ఉపసంహరించినట్లు నోటిఫికేషన్ విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇక్కడి ప్రాంత ప్రజలు రైతులు తదితరులు ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇక్కడి రైతులు కృతజ్ఞతలు.

## బీజేపీ జిల్లా నాయకులు గుర్రాల రాం భూపాల్ రెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి ) :

కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు,తల్లి ఉన్నారు. వారిని మృతుడు శేఖర్ యాదవ్ ఆటో నడుపుతూ పోషించేవాడు. అతను మృతితో ఇద్దరు పిల్లలు, మృతుని తల్లి ఒంటరివారై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి మృతుడు శేఖర్ యాదవ్ కుటుంబానికి అండగా ఉంటానని, పిల్లల చదువులకు తమ వంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండెల రామచంద్రారెడ్డి, పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి,వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మృతి



నాగర్ కర్నూల్ నవంబర్ 29( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా లోని ఆవంచ గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమ నేత మహమ్మద్ సిరాజుల్ హక్ గురువారం సాయంత్రం గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణం వలన చికిత్స పొందుతూ హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే సొంత గ్రామమైన మాజీ మంత్రి డాక్టర్ చల్లకోల లక్ష్మారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గారు ప్రోత్సహించి 1994 నుండి 1999 వరకు సర్పంచి గా నారాయణ జి ఉన్నప్పుడు ఇతను డిప్యూటీ సర్పంచ్ గా పనిచేశారని గుర్తు చేసుకున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఓదార్చి సంతాపం తెలిపారు.

# రక్తదానం చేసిన యువకుడు

**-ఓ పాజిటివ్ రక్తం కోసం పసివాడి కుటుంబం ఎదురుచూపులు**

**-స్పందించిన యువశక్తి ఫౌండేషన్ ప్రతినిధులు**

తాండూర్ నవంబర్ 29 ప్రజా జ్యోతి :

ఓ పసివాడికి కావలసి ఓ పాజిటివ్ రక్తం కోసం ఆ కుటుంబం ఎంతో తాపత్రయ పడింది.వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూర్ మండలానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి 11 నెలల చిన్నారి కౌశిక్ కు అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని స్టార్ హాస్పటల్ లో చేర్పించారు. అక్కడి వైద్యులు పరిశీలించిన అనంతరం చిన్నారి బాలుడికి గుండె ఆపరేషన్ చేసేందుకు (బాబుకు) 2 యూనిట్స్ ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధారించి కుటుంబ సభ్యులకు చెప్పడంతో హైదరాబాద్ నగరంలో ఎక్కడ కూడ ఓ పాజిటివ్ రక్తం దొరకకపోవడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుని సంప్రదించడంతో వెంటనే స్పందించి పసివాడికి కావాల్సిన రక్తదానంను సమయానికి అందించడంకోసం యువశక్తి ఫౌండేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చి



చిన్నారికి కావాల్సిన ఓ పాజిటివ్ రక్తంను అందించడం కోసం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సురేష్ అనే యువకుడిని సంప్రదించి చిన్నారికి కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం ను ఇప్పించి మానవత్వం చాటుకున్నారు . ఒక నిండు ప్రాణానికి భరోసా ఇచ్చిన యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, ఫౌండేషన్ సభ్యులు మహేందర్,శ్రీను, సురేష్,శ్రీకాంత్ లకు పసివాడి కుటుంబ సభ్యులు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# లగచర్ల భూ సేకరణ ను నిలిపివేస్తూ జీవో పై హర్షం

**- భారత రాజ్యాంగం, లంబాడి రైతుల విజయం**

**- పాత్లావత్ గట్ట్యా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

పరిగి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వం రైతులను ఎన్నో రకాలుగా భయబ్రాంతులకు గురి చేసిన పోరాటం ఆపకుండా లగచర్ల రైతులు రాజ్యాంగ బద్దంగా ఎన్నో పోరాటాల ద్వారా భూ సేకరణ ను ప్రభుత్వం వెనక్కి తీసుకునే విధంగా ఈ విజయం సాధించారని గిరిజన నాయకులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. రైతులకు మద్దతుగా పోరాటం లో లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్హెచ్పిఎస్, భారత్ ముక్తి మోర్చా బియంయం, ఐఎల్పిఏ, బీఎంపీ పార్టీ సామాజిక ప్రజా సంఘాల ను కాలుపుకొని రాజ్యాంగ బద్దంగా నిరంతరం పోరాటం చేసి ప్రభుత్వం మెడలు వంచి భూ సేకరణ ను వెనక్కి తీసుకునే విధంగా తొమ్మిది నెలలుగా రైతులకు అండగా ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా , ఐఎల్పిఏ, బీఎంపీ నిరంతరం రైతులకు అండగా నిలబడిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎలాంటి నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాత నే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోని ముందుకు సాగాలని అని అన్నారు. కలెక్టర్ నా పై ఎలాంటి దాడి జరుగలేదు అనుకోకుండా దాడి జరిగింది



అని చెప్పిన కలెక్టర్ వాంగ్మూలం ను పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం లగచర్ల లంబాడి రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చెయ్యాలి అని అన్నారు. లంబాడి రైతులపై అక్రమంగా లాఠీ చార్జీ చేసిన పోలీస్ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, మూడవత్ బాబ్య నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

నాగర్ కర్నూల్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య సంఘటన బిజినపల్లి మండలంలో చోటు చేసుకుంది.నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం తూడుకుర్తి గ్రామానికి చెందిన భార్య భర్తలైన జగదీష్,కీర్తి లకు 2011 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది. వీరికి 12 సంవత్సరాల కుమారుడు సాయి ఆక్రాంత్,19 సంవత్సరాల కూతురు శరణ్య ఉన్నారు.తండ్రి లక్ష్మయ్య టీచరుగా పనిచేస్తూ చనిపోగా మృతునికి అటెండర్ ఉద్యోగం వచ్చింది.ప్రస్తుతం బిజినపల్లి మండల కార్యాలయంలో జగదీశ్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో అతని భార్యకీర్తి కల్వకుర్తికి చెందిన ఎస్ బి ఎం రియల్ ఎస్టేట్ సంస్థలో సేల్స్ మెన్ గా పనిచేయుటకు వెళ్ళింది. అక్కడ గుడ్ల నర్వ గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది.దీంతో ఇరు కుటుంబాలలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఎలాగైనా తన భర్త జగదీష్ ని అడ్డు తొలగించుకోవాలని పతకం రచించి ఈ నెల 24న దేవుని దర్శనం పేరిట తన అత్తగారి ఇంటికి తూ దుకుర్తికి తీసుకు వెళ్ళి ప్రియుడు నాగరాజు తో మందు కలిపిన కల్లు తెప్పించి భర్త జగదీష్ కు తాపించింది స్పృహ కోల్పోయిన తర్వాత జగదీష్ ను తీసుకొని పక్కనే ఉన్న కే ఎల్ ఐ కాలువద్దకు తీసుకువెళ్లి ప్రియుడు అతని స్నేహితుల సహాయంతో హత్య




చేసి కాలువలో పడేశారు. మరిసటి రోజు కే ఎల్ ఐ కాలువలో శవం కనిపించిందని స్థానికులు బిజినపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతుడి తరఫున వారు ఫిర్యాదు చేయడంతో భార్య కీర్తిని అదుపులోకి తీసుకుని హత్య చేసింది తానేనని కీర్తి అంగీకరించిందని హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులకు తెలిపిందని ఈ కేసులో శుక్రవారం నిందితులు కీర్తి, నాగరాజు, సాయికుమార్, పద్మతో పాటు కుట్రలో భాగమైన శివ,సుధాకర్ లను అరెస్టు చేయడం జరిగిందని,పరారీలో ఉన్న మోహన్ ను త్వరలోనే అరెస్టు చేస్తామని,శారీరక సుఖానికి అలవాటు పడి కుటుంబాలను నాశనం చేసుకోకూడదని జిల్లా ప్రజలకు డిఎస్పి బుర్రి, శ్రీనివాసులు సూచించారు.

# రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసీఆర్









**-ద్రోహం చేసినోళ్లను దరిచేరనివ్వం**
**-పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి**
**-స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి**
**-దీక్షా దివస్ ఇంచార్జ్ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి**

**నాగర్ కర్నూల్, (టౌన్) నవంబర్ 29 (ప్రజాజ్యోతి)**

ఉద్యమ స్ఫూర్తిని నింపి రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసీఆర్ అని భూమి ఆకాశం ఉన్నంతవరకు కెసిఆర్ పేరు ఉంటుందని, తెలంగాణ అంటేనే కేసీఆర్ అని సమైక్యాంధ్రలో తెలంగాణ దోపిడీ జరిగిందని,పదవులు అనుభవించి ద్రోహం చేసినోళ్లను దరిచేరనివ్వమని దీక్షా దివస్ జిల్లా ఇన్చార్జి మిర్యాలగూడ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే పట్టుదలతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి చిదంబరం ద్వారా ప్రకటించడం జరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని గడప గడపకు తీసుకువెళ్లి ఎన్నో అవమానాలు నిర్బంధాలను తట్టుకొని ఎదురొడ్డి నిలిచి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కోవడం ద్వారా కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని ఈ భూమి ఆకాశమున్నంతవరకు తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాతగా చరిత్రలో కేసీఆర్ నిలిచి పోతారని సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల దోపిడిని కళ్లారా చూసి మన వనరులు, ఉద్యోగాలను దోచు కుపోతున్న తీరును ఎండ గడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తీసుకెళ్లడంలో కేసీఆర్ సఫలీకృతమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,గువ్వల బాలరాజ్, జైపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా ఉంటూ విజయం సాధించాలని రాష్ట్రంలో జిల్లాలో స్థానిక సంస్థలలో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టడం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని సమైక్యంగా ఉంటూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాంఘిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఒక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని,మీ విజయం కోసం గ్రామ గ్రామాన తిరుగుతామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు ఎడ్మ సత్యం, కల్పన,నరసింహా గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ హనుమంతరావు,గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు ఎంపీ టి సి లు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరి నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష

**-రూ. 12,000/-జరిమానా విధింపు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్29:**

హత్యా నేరం ఋజువై నందున నేరస్తులు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్షతోపాటు12,000/- రూ. చొప్పున జరిమానా విధించిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫీ ఈ రోజు తేది:29.11.2024 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.కేసు వివరాలు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంఘం బండ కెనాల్ లిఫ్ట్ దగ్గర ఒక శవం కాలుతున్నదని ఫిర్యాదు దారుడు తేది:29.03.2021న ఉదయం కావాలి రాము తండ్రి హన్మంతు అనే వ్యక్తి చెప్పగా గుర్తు తెలియని మృతదేహంగా అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శివకుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. మృతదేహం దగ్గరికి వెళ్లి చూడగా శవం పూర్తిగా ఖాళీ గుర్తుపట్ట లేకుండా ఉన్నది అని శవం చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించగా ఎవరో ఒక ఆడ మనిషిని చంపి 28.03.2021 రాత్రి కాల్చి ఉంటారని శవం చుట్టుపక్కల వెతకగా ఒక తాళం చేయి దొరకగా దాని ఆధారంగా చేసుకుని మక్తల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామంలో ఎవరైనా మహిళ కనిపించకుండా పోయిందన్న కోణంలో దర్యాప్తు చేయగా చిట్యాల గ్రామంలో ముదుమల్ లింగమ్మ భర్త లేట్ హనుమంతు వయస్సు 43 సం. లు అనే మహిళ ఇల్లు తాళం ఉంది అని రెండు రోజుల నుండి ఇంటికి రాలేదని చుట్టుపక్కల ఇంటి వాళ్ళు తెలుపగా ఆ తాళం చెవితో ఇల్లు తాళం తీయగా ఓపెన్ అయిందని మృతురాలు మరియు ఎ1 ఏలె విష్ణు తండ్రి వెంకట్ రాములు వయస్సు 40 సం.లు మక్తల్ టౌన్ మరియు ఏ2 కర్నోల అంజమ్మ భర్త లేట్ లక్ష్మన్న వయస్సు 49 సం.లు పంచ దేవ్ పాడు,మక్తల్ మండలం ముగ్గురు మక్తల్ సంతలో పాతపరిచయంతో కలుసుకొనగా మృతురాలి ఒంటి పై ఉన్న బంగారు వెండి వస్తువులను ఎలాగైనా తీసు కోవాలనే దురు ద్దేశంతో 28.03.2021 నాడు సాయంత్రం కళ్ళు దుకాణం దగ్గర కళ్ళు,మద్యం తీసుకొని సంగం బండ రోడ్ కెనాల్ లిఫ్ట్ దగ్గర మద్యం సేవించగా మృతురాలు మత్తులో ఉండగా ఎ1,ఎ2 ఇద్దరు కలిసి ఆమె తలపై బండరాయితో మోది చంపి ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చెవి కమ్మలు, పుస్తెల గుండ్లు, కాల కడియాలు, పట్టీలు తీసుకొని మృతదేహాన్ని అక్కడే కాల్చివేయడం జరిగిందని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ సిఐ లు శివ కుమార్,శంకర్ లు ఇన్వెస్టిగేషన్ చేయగా అప్పటి సీఐ సీతయ్య కోర్టులో ఛార్జ్ షీట్ వేయడం జరిగింది. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్ గారు, ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కోర్టు లైజానింగ్ అధికారి ఏ ఎస్ ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు భీమ్ రాజ్, కబీర్లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తులు ఇద్దరి పై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను,కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## వాసవి క్లబ్-వనిత క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 108 ఏ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వనిత క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అర్థం సాయి కృష్ణ, ప్ర. కార్యదర్శిగా గుంతశేఖర్, కోశాధికారిగా మిడిదొడ్డి దయానంద్, వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలిగా అర్థం లలిత, కార్యాదర్శిగా గుంత లక్ష్మి, కోశాధికారిగా మిడిదొడ్డి నాగచంద్రిక లు ఎన్నికయ్యారని, కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## జడ్సీ ఆదేశాల మేరకు రహదారి పరిశీలన



**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి జోన్ శేరిలింగంపల్లి సర్కిల్ నల్లగండ్ల హుడా లే ఔట్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు రాక్ గార్డెన్ రహదారిని పరిశీలించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం సర్కిల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారుల బృందం రోడ్డును పరిశీలించింది. శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ విలాక్షి ఆధ్వర్యంలోని ఇంజనీరింగ్ విభాగపు అధికారులు రహదారి స్థితిగతులను అంచనా వేశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు రోడ్డు దెబ్బతినడం, రహదారి మధ్యలో మట్టి వల్ల పడుతున్న సమస్యలను వారు సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హుడా కాలనీ లే ఔట్ రహదారి 100 ఫీట్ల రోడ్డు అయినప్పటికీ..రహదారి సరిగా లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలను ఇంజినీరింగ్ బృందానికి తెలియజేశారు. ఈ సందర్భంగా డీఈ విలాక్షి మాట్లాడుతూ. రాక్ గార్డెన్ రహదారి మరమ్మత్తులపై జడ్సీ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక కేర్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విలాక్షితో పాటు ఏఈ రషీద్,వర్క్ ఇన్స్ పెక్టర్ లక్ష్మణ్,నల్లగండ్ల హుడా కాలనీవాసులు ఉన్నారు.

## గంగాధర్ రెడ్డి అనుచరులు వీరంగం జెట్టి శ్రీనివాస్ సిపిఐ

**శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్పల్లి ఎన్టీఆర్ నగర్ సర్వేనెంబర్ 124 /రూ.. ప్లాట్ నెంబర్ (12) 222గజాల ప్లాటులో గతంలో 2011లో ఎండి జీసస్ అనే వ్యక్తి దగ్గర.కొనుగోలు చేసి రూములు నిర్మించుకున్నాను. 2011 నుండి 2017 వరకు అందులో నివాసం ఉన్నాను.2017 సంవత్సరంలో గంగాధర్ రెడ్డి అతని ఆ చరులు రవీందర్ మరికొంతమంది గుండాలను పంపించు బలవంతంగా వెళ్లగొట్టారు.అప్పుడు మేము పోలీస్ స్టేషన్ గచ్చిబౌలిలో కేసు నమోదు చేశాను.2017లో మేము నిర్మించినటువంటి రూములను కూలగొట్టి ఇప్పుడు కొత్తగా నిర్మాణాలు చేస్తున్నాడు అటు నిర్మాణాలను ఆపాలని.ఏ సి పి.నగర టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి ఆపుతామని టౌన్ ప్లానింగ్ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది.నేను కట్టిన రూములకు కరెంటు మీటర్లు నా పేరు మీద ఉన్నాయి కాబట్టి నేను సొంతంగా కష్టపడి కొనుక్కున్నటువంటి ప్లాటు నాకు దక్కే విధంగా న్యాయం చేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేస్తున్నాను.

## ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం



శామీర్ పేట్ , నవంబర్ 29 (ప్రజాజ్యోతి)

ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి తోటి ఉద్యోగులు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. గత నెల 24 న హకీంపేట్ డిపోకు చెందిన ములుగు రవీందర్ కండక్టర్ బ్రెయిన్ స్ట్రోక్ తో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవీందర్ కు ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు ఉన్నాడు. వారిది చిన్న వయస్సు కావడంతో వారి ఆర్థిక అవసరాల దృష్ట్యా డిపో ఉద్యోగులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి రూ. 87,500 తోటి ఉద్యోగి భార్య పిల్లలకు హకీంపేటలోని తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ఎడిసి బాలరాజు గౌడ్, గోపు శ్రీనివాస్, పవన్ కుమార్, రామ్ చందర్, సుజిత్ కుమార్, కన్యాకుమారి, వినోద, సులోచన, తులసి రామ్, కేపీ రావు, వినోద్, శ్రీనివాస్, జె ఎస్ రెడ్డి, కే స్ రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## పర్యావరణంతోనే భావితరాలకు భవిష్యత్తు

-డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్



శామీర్ పేట్, నవంబర్ 29,(ప్రజాజ్యోతి)

పర్యావరణంతోనే భావితరాల ఉజ్వల భవిష్యత్తును కాపాడుదామని శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలం జగ్గం గూడ పరిధిలోని నిక్మార్ కళాశాల వెనుక భాగంలో హైదరాబాద్ లోని యునైటెడ్ వే ఎన్జీవో, డిలైట్ కంపెనీ ఉద్యోగులు సంయుక్తంగా పదివేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల మనుగడ కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ అత్యధికంగా మొక్కలు నాటాలని తెలిపారు. నేడు నాటిన మొక్కలే వృక్షాలుగా ఎదిగి వాతావరణ కాలుష్యా సమతుల్యతకు దోహదపడతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ అత్యధికంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిక, యునైటెడ్ ఎన్జీవో సంఘం సభ్యులు, డిలైట్ కంపెనీ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండుగకు తరలివెళ్లిన రైతులు

శామీర్ పేట్ , నవంబర్ 29 (ప్రజాజ్యోతి)



ఉమ్మడి మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు రైతు పండుగకు తరలి వెళ్లారు. మహబూబ్ నగర్ జిల్లా లో తెలంగాణ ప్రభుత్వము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు పండుగ వేడుకలకు శామీర్ పేట్, మూడు చింతలపల్లి మండలాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

-ప్రాణాలు తీస్తున్న గద్వాల ప్రైవేట్ డాక్టర్స్

-ఠాగూర్ సినిమాను గుర్తు చేస్తున్న గద్వాల్ ప్రైవేట్ వైద్యులు

-చిన్న చిన్న వైద్యులతో ఏమన్నా ప్రాబ్లం అయితే అమాంతం అటాక్ చేస్తారు

-మరి పెద్ద పెద్ద వైద్యులతో ప్రాణాలు పోతుంటే ఎందుకు పట్టించుకో కుండగా ఉన్నారు..? అధికారులు

-అంటే చిన్న వైద్యులను ఏమి చేసినా ఎవరు పట్టించుకోరు ఉన్నట్టే కద్నా?

-పెద్ద వైద్యులు ఏమి అయినా వారు పైసలతో ఎవరినైనా కొనగలరు కదా..?




గద్వాల్( ప్రజా జ్యోతి) నవంబర్ 29:

విచ్చలవిడిగా వైద్యం చేస్తున్న గవర్నమెంట్ వైదులు కాదు కాదు ప్రవేటు వైదులు.ఇదేమిటి ప్రవేటు వైదులు అంటున్నారు మరియూ గవర్నమెంట్ అంటున్నారు అనుకుంటున్నారా నిజమే వివరలోకి వెలుతే జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలనికి చెందిన కవిత 30 సం"బుధవారం రోజున గద్వాల్ జిల్లా కేంద్రంలో జిల్లా హాస్పిటల్ కి వైద్యంకోసం వచ్చింది కవిత ను డాక్టర్ పరీక్షించి ముకులో కండ పెరిగి శ్వాస సరిగా ఆడక పోవడముతో ఇబ్బంది అవుతుంది అని డాక్టర్ తెలపడం జరిగింది. అయితే ఇది ఆపరేషన్ చేయాలని కొట్టడం జరిగింది. అయితే కవిత ఆపరేషన్ చేయండి డాక్టర్ అని తెలపడం జరిగింది కానీ డబ్బు సంపాదని ధ్యేయంగా పెట్టుకున్న ప్రైవేటు వైద్యులు.ప్రభుత్వ వైద్యులే ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎరవేస్తున్న వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తూ సామాన్య ప్రజలకు మంచి వైద్యం అందించాల్సింది పోయి వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైనటువంటి సామాగ్రి లేవనే సాకుతో సొంత ప్రైవేట్ ఆస్పత్రులకు రెఫర్.చేసుకున్నాడు అయితే అక్కడ ఆపరేషన్ కొరకు 20000 అడగగా మా దగ్గర అంతటి కట్టలేము 15000 కడతామని చెప్పడంతో సరే అని ఆపరేషన్ సిద్ధం చేయడం జరిగింది. ఆపరేషన్ సంబంధించినటువంటి పరీక్షలునిర్వహించకుండానే ఆపరేషన్ కంటే ముందు అనస్తిశ ఇవ్వడం జరిగింది అనస్తిశ ఇచ్చిన వెంటనే ఫిట్స్ వచ్చి కోమలోకి వెళ్లడం జరిగింది.ఫిట్స్ వచ్చినటువంటి విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపకుండగా ఠాగూర్ సినిమాను తలపించేలా గద్వాల ప్రవేట్ "బాలాజీ హాస్పిటల్ లో" హై డ్రామా చేయడమే కాకుండా ఈ అమ్మాయికి చాలా సీరియస్ గా ఉందని చెప్పి వాలే అంబులెన్స్ ని పిలిపించి అర్జెంటుగా మీరు కర్నూలుకు హాస్పటల్ కి వెళ్లాలని పంపడం జరిగింది. ఈ విధంగా వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు నిరుపేద ప్రాణాలను సునాయాసంగా ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటివి గద్వాల్లో ఎన్నో చేస్తూ ఎలాంటి విషయాలు బయటకి రాకుండగా జాగ్రత్త పడుతున్న వైద్యులు.ఇటు విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది అయితే కర్నూల్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న కవిత ఇంకా స్పృహలోకి రాలేదు అని డాక్టర్ తెలపడం జరిగింది. విషయంలో ఒక బంధుమిత్రులు అడగగా ఆమె ఇంకా స్పృహలోకి రాలేదు అని తెలపడంతో కుటుంబ సభ్యులు ఆందోళనచెందుతున్నారుప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులే ఇలా ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న జిల్లా వైద్యాధికారులు మాత్రం తమకు ఏమి తెలియదు అన్నట్టు ఉన్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయండి

-విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం

-విద్యార్థులు చనిపోయిన తర్వాత పట్టించుకుంటారా

-మా కడుపు కోత అయిన తర్వాత మీరు ఎన్ని చర్యలు తీసుకున్న ఏమి లాభం

-ముఖ్యమంత్రి విద్య విషయంలో ఏమి జరుగుతుందో చర్యలు తీసుకోవాలని డిమాండ్




అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)నవంబర్ 29:

జోగులాంబ గద్వాల జిల్లాలో 30 వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతం చేయండి గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మరియు గురుకులలో పాఠశాలలో భోజనం తిని ఎంతోమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి ప్రాణ పాయ స్థితిలో ఉన్న పట్టించుకోని ఉన్నతాధికారులు విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా పాలన లేదు.వరుస ఘటనల జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం నోరు విపడంలేదు. ఇటు విషయంపై వామపక్ష సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్,జిల్లా ఉపాధ్యక్షుడు చందు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు శివ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన విధుల నుండి బాధ్యులను తప్పించాలి ఎం. పర్వత్ రెడ్డి

నాగర్ కర్నూల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్ టి యు భవన్లో శుక్రవారం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు ఎం. పర్వత్ రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని హెడ్మాస్టర్లకు ప్రమేయం లేకుండా స్వచ్ఛంద సంస్థలకు లేదా స్వయం సహాయక గ్రూపులకు పూర్తిస్థాయి బాధ్యతలు ఇవ్వాలని ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజన తప్పించాలని,ప్రభుత్వమే నాణ్యమైన సరుకులను సరఫరా చేసి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్స్ జీతాలను విడుదల చేయాలని విద్యా సంవత్సరం మధ్యలో పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ మార్క్స్ రద్దు చేయడం సరి కాదని దీంతో విద్యార్థులు అయోమయానికి గురి అవుతున్నారని,ఈ నిర్ణయాన్ని 2025 26 విద్యా సంవత్సరానికి వర్తింపచేయాలని,ఉపాధ్యాయుల పిజిఐఎఫ్ పార్ట్ ఫైనల్ పేమెంట్ సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని,రిటైర్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు బాండ్ల రూపేనా కాకుండా తక్షణమే గ్రాడ్యుటీ పెన్షన్లు నగదు రూపంలో చెల్లించాలని అన్నారు.ఈ సమావేశంలో కే శ్రీధర్ రావు, ఎస్ ఈశ్వర్, కే సతీష్, కె రమేష్, లక్ష్మణారావు,కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్ ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని నింపుతుంది

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**-దీక్ష దివస్ లో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు**

యాచారం, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):

2009 నవంబర్ 29 కెసిఆర్ దీక్షతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మలుపు తిరిగిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయం శంషాబాద్ లో ఏర్పాటుచేసిన దీక్షా దివాస్ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష ఇతర మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కెసిఆర్ తెలంగాణ ప్రజల్ని తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక గత 10 ఏళ్ళలో కెసిఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దీక్షా దివస్ మరోమారు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన కెసిఆర్ స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, బొల్లంపల్లి వెంకటేష్, మండలి గోపాల్, కాజు మొహమ్మద్, కల్లూరి శివ, కందుకూరి భాస్కర్ ఇతరులు ఉన్నారు.



# కెసిఆర్ తోనే తెలంగాణ సాధ్యపడింది

**- బిఆర్ఎస్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**
**- దీక్ష దివస్ కార్యక్రమానికి భారీగా తరలిన చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు**

చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచుడో అని నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి స్వరాష్ట్ర సాధనకు బీజం వేశారన్నారు.ఆనాటి ఉద్యమాన్ని గుర్తు చేసేందుకు బిఆర్ఎస్ దీక్షా దివస్ నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని రానున్న రోజుల్లో రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.సమస్త ప్రజానీకం ఒక్కటై తెలంగాణ గొంతుక ఉవ్వెత్తున ఎగిసిన వేల.. దీక్షను ప్రారంభించిన కెసిఆర్ పోరాట స్ఫూర్తిని కనబరుస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం దివాస్ కార్యక్రమానికి జిల్లా కేంద్రం శంషాబాద్ కు చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, భాను తేజ, రాజు, అంజన్ గౌడ్, ఉరడి నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు నర్సింలు, బెగారి నర్సింలు, మాజీ ఎంపిటిసిలు సత్యనారాయణ చారి, రవీందర్ యాదవ్, ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, మండల కార్యదర్శి మహేందర్, మాజీ ఉప సర్పంచ్లు కసిరే వెంకటేష్, షేక్ ఆరిఫ్ మియా, సీనియర్ నాయకులు శేరి రాజు, ఏఎంసి మాజీ డైరెక్టర్ వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తోట శేఖర్, పలుగుట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, సత్తయ్య, తెలుగు నవీన్, వీరస్వామి, పాండు గౌడ్, వీరా శంకర్, ఎండి అసిఫ్, ఖలీల్, కృష్ణ, ముకరం రాజు, కుమార్, ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు బక్కని నరసింహులు

శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):

తెలుగుదేశం పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు విచ్చేసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బక్కని నరసింహులు మాట్లాడుతూ...తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేక 20 సంవత్సరాల అవుతున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల మీద ఉన్న అభిమానం తెలియజేయడానికి ఇదే నిదర్శనం.తెలుగుదేశం పార్టీ వందరూపాల సభ్యత్వం తీసుకున్న సభ్యులు తెలంగాణలో 510 మంది మరణిస్తే ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల చొప్పున 10 కోట్ల 20 లక్షలు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తండ్రి గాని తల్లి గాని ఆ కుటుంబానికి పెద్దదిగా ఉండి పిల్లల చదువులను ఎన్టీఆర్ స్కూలు ద్వారా విద్య అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణించిన వారికి 86 లక్షలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ విద్యా ద్వారా ఎంతో మంది విద్యార్థులను ఇంజనీరింగ్ డాక్టర్లు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ కూడా సేవా భావంతో కార్యక్రమం చేసిందంటే అదొక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని తెలియజేశారు. గత 2022 నుంచి 24 తెలంగాణలో సభ్యత్వం 30,000 అయితే ఇప్పుడు 2024 - 26 సభ్యత్వం తెలంగాణలో ఇప్పటికే 53000 దాటిందని అని తెలియజేయడం జరిగింది. అలాగా తెలంగాణలో యువత చొరవ తీసుకొని సభ్యత్వాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీని ముందుకు తీసుకెళ్ల బాధ్యత యువత తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ పట్టా వెంకటేష్ గౌడ్,చేవెళ్ల పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు గూడెం రాఘవులు, తమోదనరావు,బిఎస్ఎన్ కిషోర్ కుమార్ యాదవ్, ఏరువ సాంబశివ గౌడ్,టి.గౌతమ్, ఆనంద్ గుడిపాటి,నాని,ఆనంద్ కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం

**- చేవెళ్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి ఐ శ్రీలత వెల్లడి**




చేవెళ్ల నవంబర్ 29 (ప్రజా జ్యోతి):

చేవెళ్ళ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులో పట్టుబడ్డ నాలుగు ద్విచక్ర వాహనాలను శనివారం వేలం వేస్తున్నారు. చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం కేసులో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాల కోర్టు ఆదేశాలతో డిస్పోజల్ కమిటీ సూచనల మేరకు చేవెళ్ళ ఆర్టిఓ వాల్యుయేషన్ అనంతరం ఈ వేలం వేయడం జరుగుతున్నదని ఎక్సైజ్ సీఐ తెలిపారు. శనివారం నవంబర్ 30 ఉదయం 10గంటల 30నిముషాలకు చేవెళ్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఎక్సైజ్ శాఖ నియమ నిబంధనల అనుసారం వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి



షాబాద్ ప్రజా జ్యోతి నవంబర్ 29

షాబాద్ మండల కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు, బీఆర్ఎస్ యువ నేత పట్నం అవినాష్ రెడ్డి గారు. అనంతరం షాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న అవినాశ్ రెడ్డి గారు...

## పాము కాటుతో..వ్యక్తి మృతి

పాపన్నపేట,నవంబర్ 29(ప్రజాజ్యోతి):

పాముకాటుతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు.పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పాపన్నపేట గ్రామానికి చెందిన పెద్ద కటికే నబీసాబ్ (36) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈనెల 23 న జీవాలను మేపడానికి వెళ్లగా గ్రామ శివారులో పాము కరిచింది.దీంతో ఆయన ఇంట్లో చెప్పాడు.వారు చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గురువారం సాయంత్రం గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు.మృతుడి అన్న షాదుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ విషాద ఘటన తో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## నిందితులకు జైలు శిక్ష జరిమానా



**యాచారం, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

పోలీస్ స్టేషన్ లో 2019లో నమోదైన ఓ కేసు విషయంలో ఇద్దరు వ్యక్తులకు కోర్టు శిక్ష జరిమానా విధించినట్లు శుక్రవారం సిఐ నరసింహారావు పేర్కొన్నారు. సిఐ తెలిపిన వివరాల మేరకు సికింద్రాబాద్, కాప్రా, జమ్మిగుడకు చెందిన సొరకాయల శ్రీను (41) మేస్త్రి, మరో వ్యక్తి ప్రకాశం జిల్లా, రాంనగర్ కాలనీకి చెందిన లోకసాని లక్ష్మీనారాయణ (35) మేస్త్రి కాగా 2019లో వీరు ఇరువురిపై కేసు నమోదు అయిందని పేర్కొన్నారు. శుక్రవారం ఇరువురిని ఇబ్రహీంపట్నం కోర్టులో హాజరుపరచగా పూర్వపరాల్ని పరిశీలించి కోర్టు నిందితులను దోషులుగా నిర్ధారించిందన్నారు. శ్రీనును ఎ -1 గాను, లక్ష్మీనారాయణ ను ఏ -2 గాను నిర్ధారించి శ్రీనుకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా, లక్ష్మీనారాయణకు రూ. వెయ్యి జరిమానా విధించినట్లు స్పష్టం చేశారు.

## అనాలోచిత నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు

- లగచర్ల భూములపై సర్కారు వెనుకడుగు
- బీఆర్ఎస్ పోరాటం, రైతుల తిరుగుబాటు
- దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం
- ఇది బీఆర్ఎస్, బాధిత రైతుల విజయం
- బీఆర్ఎస్ నాయకులు రవికుమార్



**పరిగి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**

అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాస పాలైందని బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడం లేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని రవికుమార్ అన్నారు.

## ప్రాణాని సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి. సాధించింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్





- 6శతాబ్దాలుగా సాధ్యం గాని తెలంగాణ రాష్ట్ర కలని సహకారం చేసిన వ్యక్తి కెసిఆర్
- రాష్ట్రంలో లక్షలలో ఆడపడుచులు పెళ్లిలు అయ్యాయి. ఒక్క లక్ష రూపాయిలు ఒక తులం బంగారం
- కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష తులాల బంగారం బాకీ ఉంది.తెలంగాణ ఆడపడుచులకు
- తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధిని చరిత్రలో ఏ నాయకుడు చేయలేరు
- దీక్ష దివాస్ గులాబీ శ్రేణులల్లో నూతన ఉత్తేజాని నింపిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

**మొయినాబాద్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరు నాయకులు ఉద్యమాలు చేసిన ఉద్యమం కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. అని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండలంలోని వివిధ గ్రామ నాయకులు కార్యకర్తలు దీక్ష దివస్ ప్రతి నియోజకవర్గంలో నుండి గులాబీ స్టేన్నులు భారీగత్తరలి రావడంతో కార్యకర్తలకు నాయకులకు నూతన ఉత్తేజం ఏర్పడింది. ఈ సందర్భంగా కుమ్మరి రాము మాట్లాడుతూ. ముఖ్యమంత్రిగా కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రాగామిగా నిలుపుకుంటూ రాష్ట్రానికి కావలసిన సంక్షేమ పథకాలు చేయాల్సినా అభివృద్ధి పనులను చేపట్టి జరిపించి దేశంలోనే అగ్రామికంగా నిలిచిన నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అభివృద్ధిని చరిత్రలో ఈ నాయకుడు చెయ్యలేదని కుమ్మరి రాము అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతుందని అభివృద్ధి పక్క తోవ్వ పట్టించి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా చేస్తున్న మాయమాటలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన బిఆర్ఎస్ నాయకులు నిలబడతారని ప్రతి ఒక్కరు కష్టపడి మరోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను చేసుకునే వరకు పోరాడుతానని కుమ్మరి రాము అన్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ భారీగా తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం చేశారు.

## విద్యార్థులకు భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్







**గద్వాల నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ గద్వాల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి,మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం,వంట సామాగ్రి,కిచెన్ షెడ్,స్టాకు గదులు,స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం,గుడ్లు, కూరగాయలు,పప్పు బియ్యంలను ఇతర సరుకుల నాణ్యతను,వాటి కాలపరిమితిని పరిశీలించారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందజేస్తున్నారా లేదా ఈ రోజు మెనూ ప్రకారం ఏం చేశారని వంట సిబ్బందిని ఆరా తీశారు.మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు.తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దనారు.ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని మెస్ కమిటీ సభ్యులకు తెలిపారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దని ఉపాధ్యాయులకు, వంట వారికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది,మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ భవానీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.